



# పక్షులకు స్వర్గం.. ఈ మురికి జలదుర్గం











అది నేలపట్టూ కాదు, పులికాట్ సరస్సూ కాదు. తిరుపతి నడి నగరంలోని ఒక చిన్న ప్రదేశం. ఊరి మురుగంతా వచ్చి చేరి మడుగుగా మారడంతో చేపాజెల్లా పెరుగుతోంది. పురుగూ పుట్రా తారాడుతోంది. చెరువులన్నింటినీ దిగమింగేసిన నగరంలో ఆ చారెడు నీటి మడుగే వందల కొంగలకు, రకరకాల పిట్టలకు ఆవాసంగా మారింది. గుంటలో ఈదులాడుతూ, ముళ్ల పొదలమీద వాలుతూ, పశువుల వీపులపై ఊరేగుతూ, ఆకాశంలో విహరిస్తూ.. ఆ ప్రాంతాన్ని కనువిందుగా మారుస్తున్నాయి. పద్మావతి కళ్యాణమండపాల పక్కన చేపల దుకాణాల వెనుక మఠం స్థలంలో ఉన్న ఈ మురిగ్గుంట నుంచి తట్టుకోలేని వాసన వస్తున్నా.. ఈ రెక్కల పిట్టల గుంపుల విన్యాసాలు మాత్రం చూపరులను ఆహ్లాదపరుస్తున్నాయి. ఈపొద్దో రేపో కబ్జారాయుళ్ల కన్ను పడితే.. పాపం ఈ గుంటెడు జలదుర్గం కూడా వీటికి కరువవుతుంది.

- తిరుపతి



వెంకటగిరి ఓటరు జాబితాలో మృతుల పేర్లు

# చనిపోయినా చెదరని ఓటు!




తుది ఓటర్ల జాబితా తప్పుల తడకగానే కనిపిస్తోంది. ఫిర్యాదులు అధికంగా వచ్చిన చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల్లోనే కాకుండా ఫిర్యాదులు లేని వెంకటగిరి, గూడూరు వంటి నియోజకవర్గాల్లో కూడా జాబితాల్లో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయి. దీంతో జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా తయారీలో అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా పనిచేసినట్టు స్పష్టమవుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం పదేపదే హెచ్చరికలు జారీ కావడం, తిరుపతి ఎంపీ ఉప ఎన్నికల అక్రమాలపై ఇపుడు చర్యలకు దిగడం వంటి పరిణామాలు కూడా జిల్లా అధికార యంత్రాంగాన్ని కదలించలేక పోయాయని తాజా ఓటర్ల జాబితా నిరూపిస్తోంది.

## తుది ఓటర్ల జాబితాలో తొలగని మృతుల పేర్లు

## ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

గూడూరు/తిరుపతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి):వెంకటగిరి, గూడూరు నియోజకవర్గాలకు చెందిన తుది ఓటర్ల జాబితాలో మృతి చెందిన వారి పేర్లు తొలగించలేదు. క్షేత్ర స్థాయిలో టీడీపీ నాయకులు అందజేసిన అభ్యంతరాలు బుట్టదాఖలా అయ్యాయి. ఇటీవల మరణించిన వారి పేర్లు తొలగించలేదంటే సరేనని సరిపెట్టుకోవచ్చు. నాలుగేళ్ళ కిందట, రెండేళ్ళ కిందట, ఏడాది కిందట చనిపోయిన వారి పేర్లు కూడా జాబితాల్లో నుంచీ తొలగించకపోవడం యంత్రాంగం వైఫల్యమేనని చెప్పాలి. బీఎల్వోలతో డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేయించామని అధికారులు చెప్పడం అబద్ధమని తేలుతోంది. వెంకటగిరి, గూడూరు పట్టణాల్లో ప్రాధమికంగా జరిపిన పరిశీలనలోనే పెద్ద సంఖ్యలో మృతుల పేర్లు జాబితాలో నిక్షేపంగా కొనసాగుతుండడం అగుపించింది.


### వెంకటగిరిలో.....

వెంకటగిరి పట్టణం పోలింగ్ కేంద్రం నంబరు 280 పరిధిలో 8వ వార్డు, ఏపీటీఎఫ్ కాలనీ, ఇంటి నంబరు 3-267 చిరునామాతో ఓటరు సీరియల్ నంబరు 183, ఎపిక్ నంబరు జీటీజీ 2423531 తదితర వివరాలతో వాకటి వేణుగోపాల్ పేరు నమోదై వుంది. అయితే ఆయన నాలుగేళ్ళ కిందటే మరణించారు.

● అదే పోలింగ్ కేంద్రం, వార్డు, ఏపీటీఎఫ్ కాలనీలో ఇంటి నంబరు 3-22 చిరునామా, ఓటరు సీరియల్ నంబరు 123, ఎపిక్ నంబరు జీటీజీ 1824077 తదితర వివరాలతో మందలపు కృష్ణమనాయుడు పేరు ఓటరుగా నమోదైంది. ఆయన కూడా చనిపోయి నాలుగేళ్ళవుతోంది.

● అదే పోలింగ్ స్టేషన్, అదే వార్డు, రైల్వే క్వార్టర్స్ చిరునామాతో ఓటరు సీరియల్ నంబరు 103, ఎపిక్ నంబరు వైఆర్ఎల్1043751 వివరాలతో పెట్లూరు సిద్ధయ్య పేరు కొనసాగుతోంది.ఆయన మర ణించి ఏడాదవుతోంది.● ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోనే 7వ వార్డు కోళ్ళఫారం ఏరియాలో ఇంటి నంబ రు 4-72 చిరునామా, ఓటరు సీరియల్ నంబరు 246, ఎపిక్ నంబరు వైఆర్ఎల్ 0889188 తదితర వివరాలతో షేక్ రజా ఓటరుగా కొనసాగుతున్నారు. వాస్తవానికి ఆయన ఏడాది క్రితమే కన్నుమూశారు.

### పదేళ్ళ కిందటి చిరునామాతో వలంటీరుకు ఓటు




వెంకటగిరి పట్టణం 261వ నంబరు పోలిం గ్ కేంద్రం, ఇంటి నంబరు 24-133 చిరునామా, ఓటరు సీరియల్ నంబరు 291, ఎపిక్ నంబరు వైఆర్ ఎల్ 1572403 తదితర వివరాలతో చేపూరు బాలాజీ పేరు ఓటరు జాబితాలో కొనసాగుతోంది. వాస్తవానికి అతడి కుటుంబం పదేళ్ల కిందట ఈ చిరునామాలో నివాసముండేది. పదేళ్ళ కిందట బాలాజీ కుటుంబం 14వ వార్డుకు వెళ్ళిపోయి అక్కడే నివాసముంటోంది. ఆ వార్డులోనే అతడు వలంటీరుగా కూడా పనిచేస్తున్నాడు. స్థానికంగా నివాసం లేరని, జాబితా నుంచీ అతడి పేరు తొలగించాలని 24వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు ఫిర్యాదు చేసినా తొలగించలేదు.

### తల్లిదండ్రుల పేర్లు ఓకే... కొడుకులిద్దరివీ తొలగింపు



వెంకటగిరి పట్టణం 261వ నంబరు పోలింగ్ కేంద్రం పరిధిలో 24వ వార్డు సాలివీధికి చెందిన ఇంటి నంబరు 15-142 చిరునామాలో సామల లక్ష్మీపతి కుటుంబం నివాసముంటోంది. ఇంట్లో ఆయనతో పాటు భార్య, కుమారులు వెంకట మురళీ సాయికృష్ణ (వయసు 24, ఓటరు సీరియల్ నంబరు 24, ఎపిక్ నంబరు వైఆర్ఎల్ 2307395), వెంకటసాయి తరుణ్ (వయసు 22, ఓటరు సీరియల్ నంబరు 23, ఎపిక్ నంబరు వైఆర్ఎల్ 2307098) కూడా నివాసముంటున్నారు. వీరు నలుగురి పేర్లూ ఇదివరకూ ఓటరు జాబితాలో నమోదయ్యాయి. అయితే తుది జాబితాలో చూస్తే తల్లిదండ్రుల పేర్లు కొనసాగుతుండగా ఇద్దరు కొడుకుల పేర్లూ తొలగించి వున్నాయి.

### గూడూరులో



● గూడూరు పట్టణం 64వ నంబరు పోలింగ్ కేంద్రం, సొసైటీ కాలనీలో ఇంటి నంబరు 15-5-70 చిరునామా, ఓటరు సీరియల్ నంబరు 401, ఎపిక్ నంబరు వైఏఈ 0541540 తదితర వివరాలతో ఒగ్గు విశ్వనాథ ఓటరుగా కొనసాగుతున్నారు. నిజానికి ఆయన రెండేళ్ళ కిందట మరణించారు.


● ఇదే పోలింగ్ కేంద్రం పరిధిలోని వరదానగర్‌లో ఇంటి నంబరు 15-5-76 చిరునామా, ఓటరు సీరియల్ నంబరు 405, ఎపిక్ నంబరు వైఏఈ 0480848 తదితర వివరాలతో గండవరం మస్తాన్‌రెడ్డి పేరు ఓటరు జాబితాలో నమోదై వుంది. ఆయన ఏడెనిమిది నెలల కిందటే మరణించారు.






31వ బూత్‌లో మృతిచెందిన వారి ఓట్లు

● గూడూరు పట్టణంలోని 31వ పోలింగ్ బూత్‌లో మొత్తం 731 ఓట్లున్నాయి. ఈ బూత్ పరిధిలోని ఓటర్ల జాబితా సీరియల్ నెంబరు 286లో ధూర్జటినగర్ ప్రాంతానికి చెందిన వెంగయ్య ఐదేళ్ళ క్రితం మృతి చెందినా ఇంకా ఓటరుగానే కొనసాగుతున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన సురేంద్ర నాలుగేళ్ల క్రితం మృతిచెందగా 673 సీరియల్ నెంబరులో, రాజయ్య ఆరేళ్ల క్రితం మృతిచెందినా సీరియల్ నెంబరు 676లో ఓటర్లుగానే నమోదై ఉన్నారు. ఇదే బూత్‌లో ధూర్జటినగర్ ప్రాంతానికి చెందిన భారతి అనే మహిళకు సీరియల్ నెంబరు 683, 687ల్లో డబుల్ ఎంట్రీగా నమోదై ఉంది. ఇదే బూత్‌లో 29వ బూత్ సాధూపేట ప్రాంతానికి చెందిన అస్మత్ అనే వ్యక్తికి మరో ఓటు ఉంది. అలాగే 29వ బూత్‌కు సంబంధించి సీరియల్ నెంబరు 68లో జనార్దన రెడ్డి కాలనీకి చెందిన సుబ్బయ్య రెండేళ్ల క్రితం, సీరియల్ నెంబరు 476కు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం మృతి చెందినా ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదు.



31వ బూత్‌లో వేరే బూత్‌కు చెందిన వ్యక్తికి ఓటు



31వ బూత్‌లో డబుల్ ఎంట్రీగా నమోదైన మహిళ ఓటు

ఆశ, అంగన్‌వాడీ వర్కర్లకు

# ఆయుష్మాన్ భారత్ వర్తింపు

● జిల్లాలో 6169కుటుంబాలకు లబ్ధి ● కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో వర్తింపు

తిరుపతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్ కారణంగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు ఆయుష్మాన్ భారత్ పథకానికి అర్హులయ్యారు. జిల్లాలో 6169 ఆశా, అంగన్‌వాడీ వర్కర్ల కుటుంబాలకు దీనివల్ల లబ్ధి కలగనుంది. కేంద్ర ప్రభుత్వం 2018 ఏప్రిల్ నుంచీ దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద కుటుంబాలకు వైద్య అవసరాల కోసం ఆయుష్మాన్‌భారత్ కార్డులు జారీ చేస్తోంది. ఆరోగ్య పరమైన అవసరాలకు ఈ కార్డు ద్వారా రూ. 5 లక్షల వరకూ వైద్య సేవలు ఉచితంగా పొందడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది. అయితే ఇప్పటి వరకూ ఈ పథకానికి ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు అర్హులు కారు. తాజా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వీరిని కూడా ఆ పథకం పరిధిలోకి తీసుకొచ్చింది.జిల్లాలో ప్రస్తుతం వైద్య శాఖ పరిధిలో 1705 మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. అలాగే 2425 మంది అంగన్‌వాడీ వర్కర్లు, మరో 2041 మంది అంగన్‌వాడీ హెల్పర్లు కలసి 4464 మంది వున్నారు. మూడు కేటగిరీలకు చెందిన వారు మొత్తం 6169 మంది ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి చేరనున్నారు. తద్వారా వారి కుటుంబాలకు అవసరమైన సందర్భాల్లో రూ. 5 లక్షల వరకూ విలువైన వైద్య సేవలను ఆస్పత్రుల్లో పొందడానికి వీలుంటుంది. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల పరిధిలో వున్న ఈ వర్కర్లు నిజానికి ఆయా రంగాల్లో ప్రజలకు విశేష సేవలందిస్తున్న సంగతి తెలిసిందే. తాజా కేంద్ర బడ్జెట్ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేయడం ఆ వర్గాలకు కొంత ఊరటనిచ్చినట్టవుతోంది. కాగా ఇతర రాష్ట్రాల్లో ఆయుష్మాన్ భారత్ పథకం చురుగ్గా అమలవుతుండగా ఏపీలో మందకొడిగా సాగుతోందని సమాచారం. ఇతర రాష్ట్రాల్లో అర్హత పొందిన కుటుంబంలో ప్రతి ఒక్కరికీ విడిగా కార్డు జారీ చేస్తుండగా ఏపీలో మాత్రం కుటుంబానికి ఒక కార్డు చొప్పున జారీ చేస్తున్నారు. పనిలోపనిగా దీన్ని సరిచేయాల్సిన అవసరముంది.

# సత్యవేడుకు స్థానికులు పనికిరారా?


● వైసీపీలో పెరుగుతున్న అసంతృప్తి

● టికెట్ స్థానికులకే ఇవ్వాలని డిమాండ్

సత్యవేడు, ఫిబ్రవరి 1: సత్యవేడు వైసీపీలో స్థానికేతర అంశం తెరమీదకొచ్చింది. ముక్కూ మొహం తెలియని వాళ్ళకు టికెట్ ఇస్తే పనిచేసేది లేదని ఆ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా తమ వాదనలు వినిపిస్తున్నారు. స్థానికులకే అభ్యర్థిత్వం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తను రోజుల వ్యవధిలోనే పార్టీ అధిష్ఠానం మారుస్తూ వచ్చిన విషయం తెలిసిందే. బుధవారం వైసీపీ విడుదల చేసిన ఐదవ జాబితాలో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగాధర నెల్లూరుకు చెందిన నూకతోటి రాజేష్ పేరు ప్రకటించారు. దీనిపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పార్టీ పెద్దల నిర్ణయంపై ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఇరవై రోజుల వ్యవధిలో రెండుసార్లు అభ్యర్థులను మార్చడం, కనీసం తమ అభిప్రాయాలనైనా తీసుకోకుండా అభ్యర్థిని నియమించడం పట్ల విస్మయం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో అధిష్ఠానాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. 2019లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలాన్ని ప్రకటిస్తే గెలిపించాం. ఇప్పుడు ఆయనకాదు గురుమూర్తి అంటే ఒప్పుకున్నాం. అందరికంటే ముందు ఆయనను ప్రసన్నం చేసుకోవాలన్న ఆరాటంతో ఆయనను కలిసి సన్మానించాం. తీరా ఆయన కూడా కాదు ఇంకొకరిని తీసుకొచ్చి ఇతనే మీ అభ్యర్థి అంటే మీకంటికి మేం ఎలా కనిపిస్తున్నామంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు. దీంతో కొత్త అభ్యర్థిని ప్రకటించినా ఎక్కడా సందడి వాతావరణం లేకుండా నిశ్శబ్దం అలుముకుని, కేడర్ నైరాశ్యంలోకి వెళ్ళిపోయింది. అభ్యర్థి మార్పుతో కీలక పెద్దనేత తీరుపై నిరసన స్వరం సర్వత్రా వ్యక్తమవుతోంది.పెద్దిరెడ్డిని ధిక్కరించిన ఆదిమూలం దిష్టిబొమ్మలు కాల్చి, తమ అభ్యర్థి గురుమూర్తేనని, అప్పుడే గెలిచి పోయినట్లు రెండు రోజులుగా నేతలు సంబరాలు కూడా చేసుకున్నారు. బుధవారం రాత్రి వరకు ధీమాగా ఉన్న వైసీపీ నాయకులు కొత్త అభ్యర్థి ప్రకటనతో దీనంగా మౌనందాల్చారు. దీంతో నియోజకవర్గంలో పార్టీ ఒక్కసారిగా డీలా పడిపోయింది. ఆదిమూలం దెబ్బతో నియోజకవర్గంలో మలుపులు తిరుగుతున్న రాజకీయం సర్వత్రా ఆసక్తికరంగా ఉంది.

### దళిత వర్గాల్లో పెరుగుతున్న సానుభూతి

పెద్దిరెడ్డిని విభేదించి పార్టీని వీడిన ఆదిమూలంపై వైసీపీలోని ప్రధాన సామాజిక వర్గం చేసిన అమానుష వైఖరి పట్ల దళితవర్గాల్లో ఆయనకు సానుభూతి పెరుగుతోంది. పెద్దిరెడ్డిపై ఆదిమూలం చేసిన విమర్శలను జీర్ణించుకోలేని ప్రధాన సామాజిక వర్గ నేతలు ఆయన దిష్టిబొమ్మలను కాల్చ డం, పార్టీకి పట్టిన శని పోయిందని వ్యాఖ్యలు చేయడం పట్ల దళిత సామాజికవర్గంలో ఆదిమూలంపై అమాంతం సానుభూతి పెరిగింది. ఈ పరిణామాలతో ఎమ్మెల్యే వర్గీయులతో పాటు పలువురు పార్టీ నేతలు కూడా ఆదిమూలంతో టచ్‌లోకి వెళ్ళిపోయినట్లు సమాచారం.ఎమ్మెల్యే సైతం గుట్టుచప్పుడు కాకుండా తన సామాజిక వర్గం మద్దతు కూడగట్టుకుంటున్నట్లు సమాచారం. ఇదే జరిగితే నియోజకవర్గంలో సగం వైసీపీ ఖాళీ అవుతుందని చర్చించుకుంటున్నారు.



# ఎస్పీ పరమేశ్వరరెడ్డి బదిలీ

● తిరుపతికి రానున్న ఒంగోలు ఎస్పీ

తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 1: తిరుపతి ఎస్పీ పరమేశ్వర రెడ్డి బదిలీ అయ్యారు.2022 ఏప్రిల్ 4వ తేదీన జిల్లా మొదటి ఎస్పీగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. సుమారు 22 నెలలపాటు ఎస్పీగా కొనసాగిన ఆయన్ను ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖలో జరుగుతున్న బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీగా నియమించారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న 2015వ బ్యాచ్‌కు చెందిన మలికాగర్గ్‌ను తిరుపతి ఎస్పీగా నియమించారు.

### పలువురు డీఎస్పీల బదిలీ

జిల్లాలో పలువురు డీఎస్పీలు బదిలీ కాగా మరికొందరు రానున్నారు. తిరుపతి ఎస్.బి. డీఎస్పీ వి. గిరిధర్ ఏసీబీకి బదిలీ అయ్యారు. తిరుమల డీఎస్పీ ఎన్.భాస్కర్‌రెడ్డి తిరుపతి ఎస్.బి. డీఎస్పీగా నియమితులయ్యారు. గుంటూరు జిల్లాకు చెందిన కె.శ్రీనివాసాచారి డీఎస్పీగా పదోన్నతి పొంది తిరుమలలో నియమితులయ్యారు. గుంటూరు వెస్ట్ డీఎస్పీ బి.ఉమామహేశ్వరరెడ్డి శ్రీకాళహస్తి డీఎస్పీగా నియమితులయ్యారు. నాయుడుపేట డీఎస్పీ ఎం.రాజగోపాల రెడ్డి చిత్తూరుకు బదిలీ కాగా చిత్తూరు ఎస్.బి. డీఎస్పీ వి. శ్రీనివాసరెడ్డి నాయుడుపేట డీఎస్పీగా నియమితులయ్యారు. తిరుపతి ఎస్సీ ఎస్టీ సెల్ డీఎస్పీ ఎం.నాగసుబ్బన్నను వీఆర్‌లో ఉంచారు. తిరుపతి రెడ్ శాండిల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్) డీఎస్పీగా పనిచేస్తున్న డి.మురళీధర్ ప్రొద్దుటూరుకు బదిలీ అయ్యారు. చంద్రగిరి డీఎస్పీ టి.డి.యశ్వంత్ తాడేపల్లిగూడేనికి బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న సి.శరత్‌రాజ్ కుమార్ చంద్రగిరి డీఎస్పీగా నియమితులయ్యారు.



పరమేశ్వరరెడ్డి - మలికాగర్గ్

# ఎంబీయూలో వర్క్‌షాప్



చంద్రగిరి, ఫిబ్రవరి 1: మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలోని దాసరి ఆడిటోరియంలో రీసెర్చ్ మెథడాలజీ, పబ్లికేషన్స్‌పై మూడురోజుల వర్క్‌షాప్ గురువారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా సింగపూర్‌లోని నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహన్ సుందర్ రాజన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశోధన అనేది ఒక మహా యజ్ఞమన్నారు. దీక్షతో సాధన చేస్తేనే సిద్ధిస్తుందన్నారు. మరో అతిథి మైసూర్ జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ నుంచి డాక్టర్ బీఎస్ ఆనంద్ మాట్లాడుతూ పరిశోధనతోనే మేధస్సు పెరుగుతుందన్నారు. ఎంబీయూ వైస్‌చాన్స్‌లర్ నాగరాజరామారావు మాట్లాడుతూ పరిశోధనలతోనే శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంబీయూ రిజిస్ట్రార్ డాక్టర్ సారథి ఎంబీయూ విద్యార్థులు పరిశోధనలో ప్రత్యేకత సాధించాలన్నారు. ఈ వర్క్‌షాపులో ఏపీ, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి, ఎంబీయూ నుంచి దాదాపు 200 మంది పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డీన్ డాక్టర్ ఈశ్వరయ్య, డీన్లు, ప్రొఫెసర్లు, హెచ్‌వోడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం



సూచనలిస్తున్న ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ అమిత్‌కుమార్ పాత్ర

పాకాల, ఫిబ్రవరి 1: మండలంలోని గాదంకి జాతీయ వాయుమండలీయ పరిశోధన ప్రయోగశాల (ఎన్ఏఆర్ఎల్)లో గురువారం స్వచ్ఛత పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ కుమార్ పాత్ర మాట్లాడుతూ 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో ప్రజలకు పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో తలెత్తే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషిచేస్తామన్నారు. ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జనపనార సంచులు వాడాలని కోరారు. అనంతరం పక్షోత్సవాల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. డాక్టర్ ఎం.దుర్గారావ్, ఎం.రేవతి, ఎం.నాగరాజ, సి.యశ్వంత్, టి.హరీష్ వర్మ, ఎం.శ్రీనివాస గుప్తలను నియమించారు.

## పాకాల సీఐగా రాజగోపాల్



పాకాల, ఫిబ్రవరి 1: పాకాల సీఐగా ఎం.రాజగోపాల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఈయన పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



పాకాల, ఫిబ్రవరి 1: రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందడానికి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆ పార్టీ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని దామలచెరువులో గురువారం 'మీ ఇంటివద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. పులివర్తి నానీని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

## చిన్నరామాపురంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

చంద్రగిరి, ఫిబ్రవరి 1: చంద్రగిరి మండలంలోని చిన్నరామాపురం పంచాయతీలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి,ఔరంగజేబు, సర్పంచ్ రాగిణి, ఎంపీటీసీ రాజయ్య, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## పలుచోట్ల 'వై ఏపీ నీడ్స్ జగన్'



మద్దినాయనిపల్లెలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి

పాకాల, ఫిబ్రవరి 1: మండలంలోని మొగరాల, మద్దినాయనిపల్లె, గానుగపెంట, పెద్దరామాపురం పంచాయతీలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వైసీపీ జెండాలను, అభివృద్ధి, సంక్షేమ బోర్డులను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే జయరామనాయుడు, ఎంపీపీ లోకనాథం, వైసీపీ మండల కన్వీనర్ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి



పుల్లమనాయుడుకండ్రిగలో టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, ఫిబ్రవరి 1: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని టీడీపీ యువ నాయకుడు పులివర్తి వినీల్ అన్నారు. మండలంలోని పుల్లమనాయుడుకండ్రిగ, చంద్రప్పనాయుడు కండ్రిగ గ్రామాల్లో గురువారం 'మీ ఇంటికి మీ పులివర్తి నాని' కార్యక్రమం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చిన్నబాబు, జిల్లా కార్యదర్శి జేడీ జగన్, నాయకులు సురేంద్రనాయుడు, మునెయ్య, రెడ్డెప్పనాయుడు, మురళీనాయుడు, మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సల్ఫర్‌తో మామిడి పూత రాదు



మామిడితోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి

రామచంద్రాపురం, ఫిబ్రవరి 1: రామచంద్రాపురం మండలంలోని నడవలూరులో మామిడి రైతుల పొలాలను జిల్లా ఉద్యానశాఖ అధికారి బి.దశరథరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెంగళూరు, బేనిషా రకాలలో పూతను గమనించామన్నారు. నీలం రకంలో పూత రాలేదని తెలిపారు.పూత రాని తోటల్లో13-0-45ను 10 గ్రాములు ప్లస్ ఫార్ములా-4ను 5 గ్రాములు, క్లోరిఫైరిపాస్ 1.6మి.లీ.ప్లస్ జిగురు 0.5మి.లీను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. చాలామంది రైతులు సల్ఫర్ కొడితే పూత వస్తుందని అపోహలో ఉన్నారని ఇది నిజం కాదన్నారు. సల్ఫర్ కేవలం బూడిద తెగులు సోకిన తోటలకు మాత్రమే వాడాలన్నారు. ఫిబ్రవరి 2వ వారంలో పూత వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పూత రాలుతుంటే ప్లానోఫిక్స్ 0.25మి.లీ. లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలన్నారు. మరిన్ని సలహాలకు ఆర్‌బీకే లేదా ఉద్యాన అధికారిని సంప్రదించాలన్నారు. ఉద్యాన అధికారి సునీల్, ఆర్‌బీకే అధికారి పూజిత తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో రేపటి నుంచి ధార్మిక సదస్సు

తిరుమల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శనివారం నుంచి సనాతన ధార్మిక సదస్సు ప్రారంభం కానుంది. హిందూ ధర్మప్రచారం, పరిరక్షణ నిమిత్తం టీటీడీ ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు తిరుమలలోని ఆస్థానమండపంలో సనాతన ధార్మిక సదస్సు నిర్వహించబోతోంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 57 మంది పీఠాధి, మఠాధిపతులను, ఆధ్యాత్మిక సంస్థ ప్రతినిధులను టీటీడీ ఇప్పటికే ఆహ్వానించింది. హిందూ ధర్మప్రచారం, పరిరక్షణ, సనాతన హిందూ ధర్మవిలువల వ్యాప్తి పరచడంతో పాటు విశిష్టతను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలు, సలహాలపై సదస్సులో చర్చించనున్నారు. పీఠాధి, మఠాధిపతులకు తగిన ఏర్పాట్లు చేసేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఒకో స్వామిజీకి ఒక లైజన్ అధికారిని నియమించారు. దర్శనం, వసతి, ఆహారం, రవాణా వంటి కమిటీలతో లైజన్ అధికారి సమన్వయం చేసుకుని స్వామిజీలకు తగిన ఏర్పాట్లు చేస్తారు.

# క్రికెట్ విజేత తిరుపతి జట్లు

- ముగిసిన ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీలు
- రాష్ట్ర స్థాయికి పది జట్లు





విజేతలకు ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తున్న నిర్వాహకులు - క్రికెట్ విజేత తిరుపతి బాలుర జట్టు - తిరుపతి బాలికల జట్టు

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1: ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీల్లో భాగంగా క్రికెట్‌లో తిరుపతి బాలిబాలికల జట్లు విజేతలుగా నిలిచాయి. స్థానిక తారకరామ మైదానం, శ్రీనివాస క్రీడా సముదాయంలో బుధ, గురువారాల్లో నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. ఏడు నియోజకవర్గాల నుంచి బాలబాలికలు పాల్గొన్నారు. కబడ్డీ తుది సమరంలో ఇరుజట్లు సమజ్జీవులుగా నిలిచాయి. అంపైర్ల నిర్ణయం మేరకు విజేతను ఎంపిక చేశారు. జిల్లా క్రీడాధికారి సయ్యద్‌సాహెబ్ ఆధ్వర్యంలో సాయంత్రం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చేతుల మీదుగా విజేత జట్లకు ట్రోఫీలు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన పదిజట్లు రాష్ట్రస్థాయికి చేరాయి. ఈనెల 6వ తేదీ నుంచి విశాఖపట్నంలో ప్రారంభంకానున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయి.

**క్రికెట్‌లో తిరుపతి జట్ల హవా..**

- క్రికెట్ బాలబాలిక విభాగాలలో తిరుపతి జట్లు విజేతలుగా నిలిచాయి.
- వాలీబాల్ బాలుర విభాగంలో చంద్రగిరి,బాలికల విభాగంలో గూడూరు విజయం సాధించాయి.
- కబడ్డీ బాలుర విభాగంలో సత్యవేడు, బాలికల విభాగంలో చంద్రగిరి గెలుపొందాయి.
- ఖోఖో బాలుర విభాగంలో గూడూరు, బాలికల విభాగంలో నగరి విజయం సాధించాయి.
- బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో సూళ్లూరుపేట, బాలికల విభాగంలో తిరుపతి గెలుపొందాయి.

## బీసీలు ఆత్మగౌరవంతో బతకాలంటే

# టీడీపీని గెలిపించుకోవాలి

- పులివర్తి నాని



సమావేశంలో మాట్లాడుతున్న నాని



చంద్రగిరి, ఫిబ్రవరి 1:బీసీలు ఆత్మగౌరవంతో బతకాలంటే టీడీపీని గెలిపించుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పులివర్తి నాని అన్నారు. గురువారం చంద్రగిరిలో బీసీ జయహో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబుది అయితే, ఆ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిన ఘన వైసీపీ ప్రభుత్వానిదన్నారు..చంద్రబాబు 13 కార్పొరేషన్ల ద్వారా 50 నుంచి రూ. 150 కోట్ల నిధులు ఇస్తే వైసీపీ 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే ఎవరూ పట్టించుకోలేదని అదే బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు ఇసుక తరలిస్తే భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు.ఎమ్మెల్యే చంద్రగిరిని గంజాయి వనంలా తయారు చేశారని ఆరోపించారు. నాలుగు పదవులతో రూ.5 వేల కోట్లు అక్రమంగా కూడబెట్టాడని ఆరోపించారు.కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి జనాలకు కానుకలు ఇస్తున్నాడన్నారు. ఎర్రచందనం, ఇసుక, మఠం భూములు, గంజాయి అమ్మకాలతో సంపాదించిన అక్రమ సొమ్ముతో ఓట్లు కొనేందుకు వస్తారని, ఓటర్లు అప్రమత్తంగా వుండి బుద్ధి చెప్పాలని కోరారు.తన ఇంట్లో కుటుంబ పాలన ఉండదని స్పష్టం చేశారు.ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. టీడీపీ నాయకులు సీఆర్ రాజన్, టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పాత టైర్లకు నిప్పు పెట్టిన ఆకతాయిలు



తిరుపతి(నేరవిభాగం), ఫిబ్రవరి 1: గుర్తు తెలియని ఆకతాయిలు పాత టైర్లకు నిప్పు పెట్టడంతో పెద్దఎత్తున పొగలు, మంటలు రేగాయి. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి ఆర్పేయడంతో ఎటువంటి నష్టమూ వాటిల్లలేదు. తిరుపతి అగ్నిమాపక అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మహతి ఆడిటోరియం ఎదురుగా టౌన్‌క్లబ్ వెనుక భాగంలో ఉన్న నాథూరామ్ బైక్ మెకానిక్ షాప్‌కు చెందిన పాత టైర్లు, ఆయిల్ గుడ్డలను పక్కనున్న ఖాళీ స్థలంలో వేస్తుంటారు. గుర్తు తెలియని ఆకతాయిలు పాత టైర్లకు నిప్పు పెట్టారు. టైర్లు తగలబడటంతో పెద్దఎత్తున పొగలు అలముకుని కొద్దిపాటి మంటలు వ్యాపించాయి. ఉవ్వెత్తున పొగలు రేగడంతో స్థానికులు పెద్ద ప్రమాదమే జరిగిందని ఆందోళనపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు.

## రేపటి పర్యావరణ విద్య పరీక్ష వాయిదా

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 1: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఈనెల 3న నిర్వహించాల్సిన పర్యావరణ విద్య పరీక్షను వాయిదా వేసినట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఇంటర్ బోర్డు సీవోఈ వీవీ సుబ్బారావు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారని ప్రకటించారు. కాగా ఈ పరీక్షను ఇదే నెల 23న ఉదయం 10గంటలకు నుంచి 1లోపు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వివరించారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ గుర్తించి తదనుగుణంగా 23న పరీక్షను నిర్వహించాలని ఆదేశించారు.

## వెంకటగిరి నియోజకవర్గంలో

# నేడు నారా భువనేశ్వరి పర్యటన

వెంకటగిరి, ఫిబ్రవరి 1: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంలో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు వెంకటగిరి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండెపోటుతో మృతి చెందిన బాధిత కుటుంబీలను ఆమె పరామర్శిస్తారన్నారు. ఉదయం 11.55 గంటలకు కలువాయిలోని బోలిగర్ల చెన్నయ్య కుటుంబాన్ని, మధ్యాహ్నం 2.30 గంటలకు రాపూరు మండలంలోని శానాయపాలెం పంచాయతీ తాతిపల్లి గ్రామంలోని సన్నిబోయిన కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. అనంతరం డక్కిలి, వెంకటగిరి మీదుగా తిరుపతి విమానాశ్రయం చేరుకుని, విమానంలో హైదరాబాదుకు వెళతారని వివరించారు. జనసేన, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దళితులను వేధిస్తున్న రెవెన్యూ శాఖ



చంద్రగిరిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

చంద్రగిరి, ఫిబ్రవరి 1: దళితులకు అన్యాయం చేస్తున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ ఎంఎస్ లిబరేషన్, ఏఐటీయూసీ, ఆమ్‌ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రగిరి ఎస్టీ కాలనీ సమీపంలో సుజాత తన స్థలంలో రేకుల షెడ్డు నిర్మిస్తే రెవెన్యూ అధికారులు తొలగించారన్నారు. మిట్టపాలెం వద్ద స్వర్ణముఖినదిలో దళితుల పొలాల వద్ద ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదన్నారు. మామండూరులో గంగులమ్మకు చెందిన 85 సెంట్ల భూమికి డీకేటీ పట్టా ఉన్నప్పటికీ బలవంతంగా జగనన్న కాలనీ కోసం లాక్కొన్నారని ధ్వజమెత్తారు. వరుసగా దళితులనే రెవెన్యూ వారు లక్ష్యం చేసుకుని వేధిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎస్ లిబరేషన్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సత్తార్, ఏఏపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐరాల లోకేష్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు బాలకృష్ణ, ఐద్వా నాయకురాలు సుజాత, వెంకటేష్, బాధితులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులుకు నాని నివాళులు

తిరుచానూరు, ఫిబ్రవరి 1: తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు పంచాయతీ మిట్టమీదకండ్రిగ గ్రామానికి చెందిన శ్రీనివాసులు నాయుడు గురువారం మృతి చెందారు. టీడీపీ చంద్రగిరి ఇన్‌చార్జి పులివర్తి నాని ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## టీటీడీ జేఈవో సదాభార్గవి బదిలీ

తిరుమల, ఫిబ్రవరి1(ఆంధ్రజ్యోతి): టీటీడీలో వైద్య, విద్య విభాగాల జేఈవోగా పనిచేస్తున్న సదాభార్గవి బదిలీ అయ్యారు. ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీకి(గురుకులాలు) కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సదాభార్గవి టీటీడీ విద్య, వైద్య విభాగాలకు ప్రత్యేక జేఈవోగా పనిచేశారు.

## భక్తుల నగదు, గొలుసు అప్పగింత



భక్తురాలికి నగదు, బంగారు చైను అప్పగిస్తున్న ఆలయ సిబ్బంది

తిరుచానూరు, ఫిబ్రవరి 1: తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయ అధికారులు నిజాయితీని చాటుకున్నారు. విశాఖపట్టణం గాజువాకకు చెందిన గోపాల్‌నాయుడు కుటుంబం అమ్మవారి దర్శనానికి విచ్చేసింది. ఆలయ లగేజీ సెంటరు వద్ద సాయంత్రం లగేజీని పెట్టి దర్శనానికి వెళ్లారు. ఆ సమయంలో వారి చేతిలో హ్యాండ్‌బ్యాగ్ కౌంటర్ వద్ద పడిపోయింది. గుర్తించిన ఆలయ సెక్యూరిటీ బ్యాగ్‌ను భద్రపరిచి భక్తుల ఆచూకీ కోసం మైక్‌లో ప్రకటన చేశారు. ఈ క్రమంలో దర్శనం ముగించుకుని వెలుపలకు వచ్చిన తర్వాత గోపాల్ నాయుడు కుటుంబసభ్యులు తమ బ్యాగ్ పడిపోయిందని ఆలయ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వివరాలు కచ్చితంగా సరిపోవడంతో బ్యాగును భక్తులకు అందించారు. బ్యాగులో రూ9,800 నగదు, బంగారు చైను ఉన్నాయి. సూపరింటెండెంట్ మధుకు, విజిలెన్సు అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువకుడి మృతి



మృతుడు తరుణ్‌కుమార్

తిరుచానూరు, ఫిబ్రవరి 1: ఆత్మహత్యకు యత్నించిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తిరుచానూరు ఎస్ఐ జగన్నాథరెడ్డి కథనం మేరకు.. దామినేడు హౌసింగ్ కాలనీలో తరుణ్‌కుమార్ (27) డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఏడాది కిందట తిరుపతికి చెందిన ఓ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు.కొన్ని రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. నాలుగురోజుల క్రితం దంపతుల మధ్య గొడవ జరగడంతో తరుణ్ కుమార్ తన నివాసంలో పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు అతడిని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు.

## సీఐ బాధ్యతల స్వీకరణ



తిరుచానూరు, ఫిబ్రవరి 1: తిరుచానూరు సీఐగా గురువారం శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కడప జిల్లా ఓబులవారిపల్లెలో ఎస్ఐగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. అమ్మవారి కొలువైన తిరుచానూరులో సీఐగా బాధ్యతలు స్వీకరించడం అదృష్టమన్నారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న శివప్రసాద్‌రెడ్డిని స్పెషల్‌బ్రాంచి సీఐగా బదిలీపై వెళ్లారు.

## భాకరాపేట సీఐగా మస్తాన్ వల్లి

ఎర్రావారిపాళెం, ఫిబ్రవరి 1: భాకరాపేట సీఐగా మస్తాన్‌వల్లి నియమితులయ్యారు. ఈయన అనంతపురం జిల్లానుంచి ఇక్కడికి రానున్నారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.





ప్రమాదస్థలంలో ట్రాక్టరు - అభి మృతదేహం - గాయపడిన రాహుల్

## స్కూటర్‌ను ఢీకొన్న ట్రాక్టర్ ఇద్దరు బీహార్ కార్మికుల మృతి

ఏర్పేడు, ఫిబ్రవరి 1: హఠాత్తుగా కుడివైపు తిరిగిన ట్రాక్టరును ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు గాయాలపాలైన సంఘటన గురువారం రాత్రి ఏర్పేడు మండలంలో చోటు చేసుకుంది. సీఐ శ్రీరామ శ్రీనివాసులు కథనం మేరకు... బీహార్‌కు చెందిన యువకులు రోహిత్, అభి, రాహుల్ రేణిగుంటలో వుంటూ వికృతమాల వద్ద ఉన్న డిక్సన్ పరిశ్రమలో రోజువారీ కార్మికులుగా పనిచేస్తున్నారు. గురువారం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై రేణిగుంటకు వెళుతుండగా ఏపీఐఐసీ భవనం వద్ద వికృతమాల వైపు వెళుతున్న ట్రాక్టర్ హారన్, సిగ్నల్స్ లేకుండా కుడివైపు సడన్‌గా తిరగడంతో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రోహిత్(19), అభి(18) అక్కడికక్కడే మృతి చెందారు. రాహుల్(19) కుడికాలుకు గాయమైంది.సీఐ శ్రీరామ శ్రీనివాసులు, ఎస్ఐ జిలాని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. గాయపడిన రాహుల్‌ను 108అంబులెన్సులో తిరుపతి రుయా స్పత్రికి తరలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## వ్యవసాయ శాఖ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: శ్రీకాళహస్తి మండల వ్యవసాయ శాఖలో ఒప్పంద ఉద్యోగి శ్రీలక్ష్మి(29) ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం వెలుగు చూసింది. తిరుపతిలో నివాసముండే శ్రీలక్ష్మి ఇనగలూరు లోని రైతు భరోసా కేంద్రంలో మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. మూడు రోజుల క్రితం తిరుపతి సమీపంలో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. అయితే ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపించిన కారణాలు తెలియరాలేదు.



కలశాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు

## ఏడు గంగమ్మల ఆలయంలో శాస్త్రోక్తంగా బాలాలయ స్థాపన



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడు గంగమ్మల ఆలయంలో గురువారం బాలాలయ స్థాపన ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా ముక్కంటి ఆలయ వేద పండితులు కలశస్థాపనతో సంకల్ప పూజలు చేశారు. అనంతరం కలశాలను శిరస్సుపై దాల్చి ఆలయంలో ప్రదక్షిణ చేశారు. అనంతరం కలశ జలాలతో అమ్మవారి మూలమూర్తిని అభిషేకించి ప్రత్యేక పూజలు చేసి బాలాలయ స్థాపన క్రతువును నిర్వహించారు.ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, అధికారులు కుమార్, సూర్యప్రసాద్, వేద పండితులు అర్ధగిరి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి

## 'సిద్ధం' ఫ్లెక్సీలు తొలగించాలి : జనసేన



కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జన సైనికులు

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1 : ముఖ్యమంత్రి జగన్ ఫొటోతో నగరంలో ఏర్పాటు చేసిన సిద్ధం ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్‌రాయల్, నగరాధ్యక్షుడు రాజారెడ్డి బృందం కమిషనర్ అతిథిసింగ్‌ను కలసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు కార్యాలయం ముందు బైఠాయించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయడం దారుణమని మండిపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ సిద్ధం ఫ్లెక్సీలకు అనుమతి ఎవరు ఇచ్చారు.. చలానా రుసుం ఎవరు చెల్లించారో తెలియజేయాలని కోరారు. లేకపోతే తమ పార్టీ తరఫున 'యుద్ధం' ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతిపక్షాల బ్యానర్ల ఏర్పాటుకు ఎన్నో ఆంక్షలు పెడతారని, మరి అధికార పార్టీకి నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జి, హేమకుమార్, లక్ష్మి, కొండా రాజమోహన్, రాజేష్ ఆచారి, దినేష్ జైన్, మునస్వామి, మనోజ్, హేమంత్, ఆది, పురుషోత్తంరాయల్, వంశీ, సుబ్బు, సాయి, పురుషోత్తం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రాజధానిగా ప్రజా బ్యాలెట్

### కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్




బాలాజీకాలనీలో ప్రచారం చేస్తున్న చింతా మోహన్

తిరుపతి (తిలక్ రోడ్), ఫిబ్రవరి 1: ఏపీ రాజధాని తిరుపతిగా ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తామని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. గురువారం సాయంత్రం బాలాజీకాలనీ, జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి ఆయన ప్రచారం నిర్వహించారు. మద్రాసు నుంచి ఆంధ్ర విభజన జరిగిన సమయంలో 1953లో ఎన్‌జీ రంగా తిరుపతిని రాజధానిగా చేయాలని అడిగారని, అయితే ఆ రోజు జవహర్‌లాల్ నెహ్రూ నీలం సంజీవరెడ్డి మాటవిని రాజధానిని కర్నూలుకు ఇచ్చారని అన్నారు. 70 సంవత్సరాలుగా తిరుపతి రాజధాని పెండింగ్‌లో ఉందన్నారు. రాయలసీమ నుంచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు, జగన్ ఈ ప్రాంతానికి అన్యాయం చేశారని ఆరోపించారు. తిరుపతికి రావాల్సిన రాజధానిని చంద్రబాబు తుళ్లూరుకు తీసుకెళ్లారని దుయ్యబట్టారు. ఇపుడు జగన్ రాజధాని విశాఖపట్నంలో పెట్టారని అన్నారు. చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. తిరుపతి రాజధాని కోరితే తుళ్లూరు, వైజాగ్ ప్రతిపాదనలు వెనక్కుపోతాయని, ఈ అంశంపై త్వరలో ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## సెకండ్ టెస్టు మెయిన్ స్కోరర్‌గా తిరుపతి వాసి



షణ్ముగం

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1: అంతర్జాతీయ క్రికెట్‌లో తిరుపతికి చెందిన కె.ఎం.షణ్ముగంకు అరుదైన అవకాశం దక్కింది. విశాఖపట్నం వేదికగా ఇండియా-ఇంగ్లండు మధ్య రెండో టెస్టు మ్యాచ్ గురువారం నుంచి జరుగుతోంది. మ్యాచ్‌కు సంబంధించి సాంకేతిక నిపుణుల్లో దక్షిణాది క్రీడాకారులకు అవకాశం కల్పించాలని బీసీసీఐ ఉత్తర్వులిచ్చింది. ఐదు రోజుల పాటు జరిగే రెండో టెస్టు మ్యాచ్ స్కోరింగ్ వివరాలను బోర్డుపై నమోదు చేసే ప్రక్రియను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరఫున ప్రధాన స్కోరర్ షణ్ముగం నియమితులయ్యారు. చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి టి.ప్రణీత్‌స్వరూప్, పలువురు క్రీడా ప్రముఖులు ఆయన్ను అభినందించారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.64 కోట్లు

తిరుమల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.64 కోట్లు లభించింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ బుధవారం లెక్కించి గురువారం ఉదయం ప్రకటించింది. ఇక, బుధవారం 64,635 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 19,553 మంది తలనీలాలు సమర్పించారు.

## వెంకన్న సేవలో ప్రముఖులు



పార్థసారథి - సతీష్‌బాబు - జయలలిత

తిరుమల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో తెలంగాణ ఎన్నికల కమిషనర్ పార్థసారథి, తెలంగాణ ఎమ్మెల్యేలు రోహిత్‌రెడ్డి, ఆదినారాయణ, ఎంపీ గురుమూర్తి, తానా అధ్యక్షుడు సతీష్‌బాబు, సినీనటి జయలలిత, శ్వేత డైరెక్టర్ భూమన్ ఉన్నారు. వీరికి ఆలయాధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి, లడ్డూప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే ఆదినారాయణ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం వైఎస్ షర్మిలతోనే సాధ్యమవుతుందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ అన్ని ఎంపీ సీట్లు గెలుస్తుందన్నారు.

## నేడు డయల్ యువర్ ఈవో

తిరుమల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించనున్నారు. అన్నమయ్య భవనంలో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ద్వారా భక్తులు తమ సందేహాలు, ఫిర్యాదులు, సూచనలను టీటీడీ ఈవో ధర్మారెడ్డికి తెలియజేయవచ్చు. దీనికోసం 0877-2263261ను సంప్రదించాల్సి ఉంటుంది.

## టెక్‌ఫెస్ట్ పోస్టర్ల విడుదల

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 1: పద్మావతి యూనివర్సిటీలో వచ్చే నెలలో చేపట్టే టెక్ ఫెస్ట్ పోస్టర్లను వీసీ భారతి, రిజిస్ట్రార్ రజని విడుదల చేశారు. టెక్నాలజీకి సంబంధించి విద్యార్థులకు మార్చి 5 నుంచి 15వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తామని, విద్యార్థులందరూ పాల్గొనాలని కోరారు.

## రిటైర్డు వయస్సు పెంపుపై హర్షం



జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 1: నాన్ టీచింగ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్వీయూలో సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి వైఎస్సార్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయం ద్వారా సీఎం జగన్ ఉద్యోగుల పక్షపాతిగా నిరూపించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్‌రెడ్డి, ముత్తువేలు, అజీమ్, శ్రీనివాసులు, మఠం గిరిబాబు, లీలాకృష్ణరెడ్డి, భిల్ల, ప్రకాష్, గౌతమి, గౌరీ, లోకేష్ పాల్గొన్నారు.

# అలా దిగొచ్చారు..!

### రాజకీయ విమర్శలతో అటవీ కార్మికులపై కనికరం
### సుదీర్ఘ పోరాటానికి తెర
### దీక్ష విరమించిన అటవీ శాఖ కార్మికులు



దీక్షలో టీటీడీ అటవీ కార్మికులు



నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి) : ఒకటి కాదు రెండు కాదు 38 నెలల పోరాటం. వారి న్యాయమైన డిమాండ్ల కోసం టీటీడీ అటవీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేశారు. ఎముకలు కొరికే చలిలో, ఎర్రటి ఎండలోనూ ఇస్కాన్ రోడ్డులోని శిబిరంలో ఆర్తిగా ఎదురుచూస్తూ కనిపించేవారు. మూడేళ్లకు పైగా ఎన్ని రకాలుగా ఉద్యమాలు చేసినా టీటీడీ యాజమాన్యం దిగిరాలేదు. ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షను నిరవధిక నిరాహారదీక్షగా మార్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి నేతృత్వంలో జరిగిన నిరాహార దీక్షతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో టీటీడీ పరిపాలన భవనం ఎదుట కార్మికులకు మద్దతుగా గురువారం నగరంలోని ప్రముఖులు, జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నేతలు సంఘీభావ దీక్షకు పూనుకున్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డిపై తీవ్రమైన రాజకీయ విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్న వారికి అన్ని రకాల భద్రత, సౌకర్యాలు కావాలి కానీ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డి ఇంట్లో కుక్కలు, పిల్లులకు కూడా పదవులు ఇస్తారేమోనని దుయ్యబట్టారు. దీంతో ఎమ్మెల్యే కొండ నుంచి దిగరాక తప్పలేదు. అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ నుంచి కార్మికులకు మినహాయింపు ఇస్తూ టైమ్ స్కేల్ వర్తించేలా హామీ ఇచ్చారు. కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

**● నిరాహారదీక్షలో నిప్పులు చెరిగిన వక్తలు**

అటవీ కార్మికుల నిరాహారదీక్షలో మద్దతుగా నిలిచిన పలువురు వక్తలు అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ మాట్లాడుతూ 'ఎమ్మెల్యేగా ఉన్న కరుణాకరరెడ్డికి ఒక పదవి చాలదన్నట్టుగా టీటీడీ ఛైర్మన్ ఇచ్చారు. ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్‌తో పాటు వైసీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థి. సోదరి సుగుణమ్మకు ఎస్వీయూ ఈసీ మెంబరు, రిటైరై 75ఏళ్ల వయస్సు కలిగిన భూమన్‌కు శ్వేత డైరెక్టర్ పదవి ఇచ్చారు. చివరికి ఇంట్లో కుక్కలు, పిల్లులకు కూడా పదవులు ఇచ్చేస్తారేమో. కొండకొచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కలిగించే చెట్లు, పార్కులు కాపాడే కార్మికులు ఉద్యోగ భద్రత కోసం మూడేళ్లుగా పోరాటం చేస్తున్నారు. వారి కోర్కెలు పరిష్కరించాల్సిన బాధ్యత పాలకులపైవుంది. నోరెత్తకపోతే నేరస్తులవుతాం.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రచయిత సాకం నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే కరుణాకర రెడ్డి ఇలాంటి సమస్యల పరిష్కారానికి చొరవచూపే వ్యక్తి అని, అటవీ కార్మికుల విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని అన్నారు. టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ మాట్లాడుతూ టీటీడీ పాలకమండలి ఛైర్మన్లు మారుతున్నారు కానీ కార్మికుల జీవితాలు మారడంలేదన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే అన్ని పార్టీలతో కలసి ఇళ్లను ముట్టడిస్తామన్నారు. సీపీఐ నేత విశ్వనాథ్ మాట్లాడుతూ పదవులు పంచుకుంటున్నారు కానీ కార్మికులు కడుపులు నింపడం తెలియదా? అని ప్రశ్నించారు. టీటీడీ ధర్మారెడ్డి అయ్యసొత్తా? అంటూ ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి అసిస్టెంట్ ఎడిటర్ ఉమామహేశ్వరరావు, ఆమ్ ఆద్మీ నాయకులు నగేష్, వెంకటాచలపతి, బాలసుబ్రమణ్యం, జైభారత్ పార్టీ నాయకులు మునిలక్ష్మి, ఇతర ప్రముఖులు తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ బాలాజీ, డీఎంసీ భాస్కర్‌లతో పాటు సీఐటీయూ నాయకులు బాలసుబ్రమణ్యం, సుబ్రమణ్యం, వేణు, జయచంద్ర, మాధవ్, లక్ష్మి, రఘు, బుజ్జి, నాగ వెంకటేష్, మునిరాజ, చిన్నా, కార్మిక నేతలు ఈశ్వర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యమానికి సహకరించిన వారికి కందారపు మురళి ధన్యవాదాలు తెలిపారు.

**● ఉద్యమ నేపథ్యమిలా..**

సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీటీడీ అటవీ కార్మికులు 2020 డిసెంబరులో అలిపిరి సమీపంలో ఉన్న కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అప్పటి నుంచి కార్మికులు నిరంతరాయంగా సమ్మె, పోరాటాలు చేస్తున్నా టీటీడీ యాజమాన్యంలో కనీసం చలనం కూడా రాలేదు. పలు దఫాలు చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది. కనికరం లేకుండా టీటీడీ ఉన్నతాధికారులు కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శిస్తూ వచ్చారు. తాడోపేడో తేల్చుకోవడానికి గత శనివారం నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. వివిధ రాజకీయ పార్టీలు, వామపక్షాలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, విద్యా, వైద్యం, న్యాయవాదుల సంఘాల ప్రతినిధులు కూడా మద్దతు ప్రకటించి అండగా నిలిచారు. దీక్షలో ఉన్నవారి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో బలవంతంగా భగ్నంచేసి పోలీసులతో ఆస్పత్రిలో చేర్పించారు. అయినా పట్టువదలక ఇతర కార్మికులు దీక్ష కొనసాగించారు. దాంతో పాటు రెండు రోజులుగా టీటీడీ పరిపాలన భవనం ముందు కార్మికుల ఆమరణ నిరాహారదీక్షలు ఫలవంతం కావాలని కోరుతూ సంఘీభావ దీక్ష చేపట్టారు.

**● చర్చలు సఫలం**

టీటీడీ ఛైర్మన్ కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి జోక్యంతో జేఈవో వీరబ్రహ్మం, లక్ష్మీశ్రీనివాసా కార్పొరేషన్ సీఈవో శేషశైలేంద్ర, టీటీడీ ఫారెస్టు డీఎఫ్‌వో శ్రీనివాసులు ఇతర ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన సీఐటీయూ నేతలు మురళి, సుబ్రమణ్యంతో చర్చలు జరిపారు. లక్ష్మీశ్రీనివాసా కార్పొరేషన్ నుంచి మినహాయించాలని నేతలు కోరడంతో యాజమాన్యం అంగీకరించింది. టైంస్కేలు వర్తింపజేసేలా రూ22,600తో పాటు అదనంగా రూ.3,125 పెంచేలా తీర్మానించారు. ప్రతి కార్మికుడూ అదనంగా ఏటా 25 మొక్కలు పెంచే బాధ్యతను అప్పగించారు. చర్చలు అనంతరం కరుణాకరరెడ్డి దీక్షా శిబిరానికి చేరుకుని నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. తనతో పాటు అభినయ్ రెడ్డి కూడా సమస్యల పరిష్కారానికి చొరవచూపారని చెప్పుకొచ్చారు. కాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉద్యమం ఉధృతం కావడంతోనే ఎమ్మెల్యే దిగొచ్చారన్న చర్చ శిబిరంలో విస్తృతంగా జరిగింది.



## మున్సిపల్ టీచర్ల సమస్యలను పరిష్కరించండి

### కలెక్టరేట్ వద్ద ఏపీటీఎఫ్ నాయకుల ధర్నా



కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఏపీటీఎఫ్ నాయకులు

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 1: మున్సిపల్ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణ కోరారు. సంఘ ఆధ్వర్యంలో పలువురు టీచర్లు గురువారం కలెక్టరేట్ వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ టీచర్లకు సర్వీసులు రూపొందించి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, పీఎఫ్ ఖాతాలు ప్రారంభించి రుణసౌకర్యాలు కల్పించాలని, అర్బన్ ఎంఈవోలు, డీవైఈవో పోస్టులు మంజూరు, సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే టీచర్లకు జిల్లా పరిషత్ టీచర్ల తరహాలో వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 50 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6వేల పోస్టుల భర్తీకి డీఎస్సీ తీసుకురావాలని నిర్ణయించడం బాధాకరమని వాపోయారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ అన్ని రకాల ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని, ఓపీఎస్‌ని అమలు చేయాలని, జీవో 117ని రద్దు చేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణ విభాగ అధ్యక్షుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ అప్రెంటీస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ వెంకటాద్రి, నాయకులు షేక్ నౌజియా, దాముగోపాల్, హేమకుమార్, సుబ్రహ్మణ్యంరాజు, మల్లికార్జున, శ్రీనివాసులు, అత్తర్ అలీఖాన్, గిరిప్రసాద్, మునస్వామి, లక్ష్మమ్మ, చెంచురాజు, చంద్రశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి

### హాకీ క్రీడాకారిణి రజని




రజనీని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ ప్రకాశ్‌బాబు

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 1: విద్యార్థి దశ నుంచి చదువుతో సమానంగా క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలని భారత హాకీ క్రీడాకారిణి ఇ.రజని పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాశ్‌బాబు అధ్యక్షతన గురువారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా వచ్చారు. చదువు, క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తే రెండు విభాగాల్లో రాణిస్తారని చెప్పారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసంతోపాటు టీమ్ స్పిరిట్, ఎనర్జీ, హార్డ్‌వర్క్ వంటి లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ క్రీడల్లో ఉన్నతంగా రాణించాలన్న ఆశయం ఉన్న వారికి రజని స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. రజని ఆమె తల్లిని ఘనంగా సన్మానించారు. ఎస్వీఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ముస్తాక్ అహ్మద్, జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ ఆగడాలను అరికట్టాలి

### ● కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఏజన్సీని రద్దు చేయాలని ధర్నా



ఆందోళన చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నేతలు

తిరుపతి సిటీ, ఫిబ్రవరి 1 : రుయాస్పత్రిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల శ్రమను దోచుకుంటూ, వారిపైనే తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ఏ-1 ఏజన్సీ నిర్వాహకుల ఆగడాలను అరికట్టాలని సీపీఐ, ఏఐటీయూసీ నేతలు విశ్వనాథం, రవి డిమాండ్ చేశారు. పారిశుధ్య ఏజన్సీ నిర్వాహకుల ఆగడాలను నిరసిస్తూ గురువారం యూనియన్ నేతలతో కలిసి రుయాస్పత్రి పరిపాలన భవనం ముందు ఆందోళనకు దిగారు. వారు మాట్లాడుతూ ఏ-1 ఏజన్సీ నిర్వాహకులు 225 మంది కార్మికులు చేయాల్సిన పనులను కేవలం 90 మందితోనే చేయిస్తున్నారన్నారు. నిబంధనల మేరకు జీతాలు ఇవ్వకుండా శ్రమను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికులకు అండగా నిలిచిన మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రపై తప్పుడు ప్రచారం చేయిస్తుండడం బాధాకరమన్నారు. అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న ఏజన్సీ నిర్వాహకులు తీరు మార్చుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు సూపరింటెండెంట్ రవిప్రభును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నేతలు కే.వై.రాజా, రామకృష్ణ, ఎల్.కే.నాయుడు, బాలా, మహేంద్ర, మీనా పాల్గొన్నారు.

## విజయవాడలో కలెక్టర్ బిజీబిజీ



జవహర్‌రెడ్డి, ముఖేష్‌కుమార్ మీనాతో కలెక్టర్ లక్ష్మీ శా

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 1: తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ శా గురువారం విజయవాడలో బిజీబిజీగా గడిపారు. పలువురు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని కలిసి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాను, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్‌సింగ్ రావత్‌ను కలిశారు.

## డాక్టరేట్ ప్రదానం



మాధవి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 1: ఎస్వీయూ సైకాలజీ స్కాలర్ ఎం.మాధవి డాక్టరేట్ పొందారు. సైకలాజికల్ ప్రొఫైల్స్ ఆఫ్ ఓల్డర్ విండోస్ లివింగ్ ఇన్ ద కమ్యూనిటీ అండ్ ఇన్ ద సీనియర్ కేర్ హోమ్స్ అంశంపై రిటైర్డు ప్రొఫెసర్ జమున, ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సంయుక్త పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేసినట్టు సీఈ దామ్లానాయక్ తెలిపారు. కాగా, మాధవి ప్రస్తుతం స్విమ్స్‌లోని నర్సింగ్ కళాశాలలో అధ్యాపకురాలిగా వ్యవహరిస్తున్నారు.

## రూ.8 లక్షల వేతనంతో ముగ్గురు విద్యార్థినుల ఎంపిక

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), ఫిబ్రవరి 1: పద్మావతి యూనివర్సిటీకి గురువారం కోయంబత్తూరులో గల స్కంబర్గ్ కంపెనీ ప్రతినిధుల బృందం వచ్చింది. ఇటీవల ఆన్‌లైన్ ద్వారా చేపట్టిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన వారికి రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. 17 మంది పరీక్షలు, ఇంటర్వ్యూకు హాజరు కాగా, ముగ్గురిని రూ.8 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక చేశారు.

## బీజేపీ కార్యాలయం ప్రారంభం



తిరుపతి (ఉపాధ్యాయనగర్), ఫిబ్రవరి 1: తిరుపతి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ కార్యాలయాన్ని స్థానిక రాఘవేంద్రనగర్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రారంభించారు. రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించి బీజేపీ కార్యాలయాలను ఆమె గురువారం విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మునిసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, డాక్టర్ శ్రీహరిరావు, కోలా ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మరచి వెళ్లిన ఆభరణం అప్పగింత



భక్తుడికి ఆభరణాన్ని అప్పగిస్తున్న అధికారులు

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1: వసతి గదిలో మరిచివెళ్లిన ఆభరణాన్ని భక్తుడికి అప్పగించి టీటీడీ ఉద్యోగులు నిజాయితీ చాటుకున్నారు. తమిళనాడు తిరువళ్లూరుకు చెందిన విశాల్ శ్రీనివాసం వసతి సముదాయంలోని 407 గదిని గురువారం ఖాళీ చేశారు. హడావుడిలో 20గ్రాముల బంగారు ఆభరణాన్ని మరిచివెళ్లిపోయారు. గదిని శుభ్రం చేయడానికి వెళ్లిన పారిశుధ్య కార్మికులకు అది లభించింది. శ్రీనివాసం మేనేజర్ కె.శ్రీనివాసులుకు సమాచారం అందజేశారు. భక్తుడి సెల్ నంబర్ ఆధారంగా పిలిపించి ఆభరణాన్ని అప్పగించారు. కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వేధింపులు మానుకోవాలి: ఆర్పీలు



నిరసన తెలుపుతున్న మెప్మా ఆర్పీలు

గూడూరు, ఫిబ్రవరి 1: అర్బన్ మెప్మా కార్యాలయంలో పనిచేస్తున్న తమపై సిటీమిషన్ మేనేజర్ వేధింపులను మానుకోవాలని రిసోర్స్ పర్సన్ (ఆర్పీ)లు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనేజర్ తమకు సక్రమంగా జీతాలు వచ్చేందుకు సహకరించడం లేదన్నారు. అడిగిన వారిపై వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. మహిళ అయి ఉండి, ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు విచారణ చేసి, న్యాయం చేయాలని కోరారు. విజయ, సుమతి, వరలక్ష్మి, చంద్రకళ, ఆసీఫా, భవాని, మంజుల, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడా బాబులకు మేలు చేసేలా బడ్జెట్: కాంగ్రెస్



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

గూడూరు, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా బాబులకు మేలు చేసేలా ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి ప్రయోజనాలు చూపలేదన్నారు. ఇక రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న న్యాయయాత్రను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఆయన వాహనంపై రాళ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పూల చంద్రశేఖర్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా వాహనాలు నడపండి



బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ పాపారావు

గూడూరు, ఫిబ్రవరి 1: జాగ్రత్తగా వాహనాలు నడపాలని వాహనదారులకు పట్టణ సీఐ పాపారావు సూచించారు. గురువారం టవర్‌క్లాక్ సెంటర్ వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్రవాహనాలను నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎంవీఐ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్నీ ఇబ్బందులే: జనసేన



స్థానికురాలికి కరపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 1: వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుతున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం నరసయ్యగుంట, సనత్‌నగర్ ప్రాంతాల్లో జనసేన ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఎన్నికల సమయంలో మద్యపానం నిషేధం అని చెప్పి, నాసిరకం మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇంద్రవర్ధన్, సాయికిరణ్, శివకుమార్, సనత్ వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఈఈకి సన్మానం



గూడూరు, ఫిబ్రవరి 1: గోగినేనిపురంలోని విద్యుత్‌కార్యాలయంలో గురువారం ఈఈ ఇస్మాయిల్ అహ్మద్‌ను ఏపీ ఈఈయూనియన్-1104 నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ఇస్మాయిల్ ఎస్‌ఈగా పదోన్నతి పొందడంతో సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రాజు, తదితరులతో పాటు జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు సత్కారం

గూడూరు, ఫిబ్రవరి 1: అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన తహసీల్దారు లీలారాణిని ఆమె కార్యాలయంలో గురువారం పలువురు సన్మానించారు. వీరిలో.. వీరుబోయిన గోపాలకృష్ణయాదవ్, జహంగీర్ తదితరులున్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఎంఈవోకి మధ్యాహ్న భోజన కార్మికులు



ఎంఈవో శాంతికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 1: తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శాంతికి వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ.. సీఎం జగన్ తన పాదయాత్ర సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని చెప్పారు. ఆ హామీని తక్షణమే నెరవేర్చాలని కోరారు. నాయకులు వాణి, రజియా, వెంకటేశ్వర్లు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ జేఈవో సదాభార్గవి బదిలీ

తిరుమల, ఫిబ్రవరి1(ఆంధ్రజ్యోతి): టీటీడీలో వైద్య, విద్య విభాగాల జేఈవోగా పనిచేస్తున్న సదాభార్గవి బదిలీ అయ్యారు. ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీకి(గురుకులాలు) కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి సదాభార్గవి టీటీడీ విద్య, వైద్య విభాగాలకు ప్రత్యేక జేఈవోగా పనిచేశారు.

## వాలీబాల్ పోటీల్లో 'కేకేసీ'కి ద్వితీయ స్థానం



పుత్తూరు, ఫిబ్రవరి1 : వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో పుత్తూరు కేకేసీ ఫిజియోథెరపీ కళాశాల జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో విజయోత్సవ సభను నిర్వహించి క్రీడాకారులను చైర్మన్ కుప్పయ్య శెట్టి అభినందించారు. వైస్ చైర్మన్ నరసింహారావు, ప్రిన్సిపాల్ మహేష్, వైస్ ప్రిన్సిపాల్ రెడ్డికుమార్, కెప్టెన్ నవీన్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

### జగన్ రెడ్డి చేష్టల మాటేమిటి

## నేదురుమల్లీ: జనసేన

వెంకటగిరి, ఫిబ్రవరి 1: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు మతిస్థిమితం లేని జగన్‌రెడ్డి చేష్టల మాటేమిటి అని వెంకటగిరి వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ సంక్షేమసేవా సంఘం అధ్యక్షుడు, జనసేన నాయకుడు తోటా కృష్ణయ్య ప్రశ్నించారు. తూర్పువీధిలో కొత్తగా ప్రారంభించిన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల జనసేన అధినేతపై నేదురుమల్లి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. టీడీపీ, జనసేన కలయికతో ఓటమి భయం పట్టుకున్న జగన్మోహన్‌రెడ్డికి మతిభ్రమించి.. ఉద్యోగులను బదిలీ చేసినట్లు వైసీపీ నేతలను కూడా బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి నాయకత్వం కింద పనిచేసే నాయకులు కూడా పవన్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని చెప్పారు. నాయకులు రాధ, రామారావు, అనీల్, కోనా రవిశంకర్, కందాల తిరుపాల్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పాశిం పిలుపు



సమావేశంలో ప్రసంగిస్తున్న సునీల్‌కుమార్

కోట, ఫిబ్రవరి 1 : వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులకు గూడూరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. కోటలో గురువారం రాత్రి కోట, వాకాడు, చిట్టమూరు మండలాల బూత్ కన్వీనర్లతో ఆయన సమీక్షించారు. ప్రధానంగా.. సీఎం జగన్‌రెడ్డి.. సైకోపాలన ప్రజలు తెలుసుకోవాలంటే ప్రతి బూత్ కన్వీనర్ ప్రతి ఇంటి గడప తొక్కాలన్నారు. ఇప్పటినుంచే సైనికుల్లా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి కుమారి మాట్లాడుతూ.. గూడూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నిర్లక్ష్యాన్ని వీడి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట, చిట్టమూరు మండలాల కన్వీనర్లు సర్వోత్తమరెడ్డి, కిషోర్‌నాయుడు, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, తీగల సురేష్‌బాబు, వాకా విజయభాస్కర్‌రెడ్డి, నల్లారెడ్డి రాజేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యం: టీడీపీ



అశోక్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 1: అంబేడ్కర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యమవుతాయని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. నెల్లూరుకు చెందిన టీడీపీ నాయకుడు అశోక్‌కుమార్ ఇచ్చాపురం నుంచి తిరుమల వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం గూడూరుకు చేరుకోగా స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సీఎంగా గెలిచి ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలుస్తారని ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, నరసింహులు, రవీంద్రరెడ్డి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు. కాగా.. స్థానిక టీడీపీ కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై గూడూరు పట్టణం, మండలం, చిల్లకూరు మండలం నాయకులకు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. బనిగిసాహెబ్‌పేటలో పాశిం సతీమణి సంధ్యారాణి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మట్టం శ్రావణి, నూర్జహాన్, గుండాల లీలావతి, శ్రీదేవి, కల్పన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బాలాయపల్లి వైసీపీలో వర్గపోరు మరోమారు బహిర్గతం



సమావేశంలో ప్రసంగిస్తున్న రామ్‌కుమార్ రెడ్డి

బాలాయపల్లి, ఫిబ్రవరి 1: మండలంలోని వైసీపీలో వర్గపోరు మరోమారు బహిర్గతమైంది. గురువారం స్థానిక సచివాలయం వద్ద నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు వర్గాలు దుమ్మాకొట్టాయి. ఈ సందర్భంగా రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసరా కార్యక్రమానికి వెళ్లొద్దంటూ తమవాళ్లు కొందరు దొంగదారుల్లో ఫోన్లు చేసినా ఇంతమంది రావడం జగనన్నపై మీకున్న నమ్మకంఅర్థమవుతోందని చెప్పారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రమీలారాణి, వెందోటి కార్తిక్ రెడ్డి, రాయి దేవికా చౌదరి, వానా పార్వతి, పల్లంటి రాంబాబు, బాపనపల్లి వెంకటసుబ్బయ్య, వెందోటి సుప్రజ, కాటూరు రామతులసి పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ

- 'అమృత్ భారత్' కింద రూ.10 కోట్లతో కొత్త హంగులు



రైల్వేస్టేషన్ ముందు భాగంలో జోరుగా జరుగుతున్న పనులు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద ఎంపిక చేయడంతో రూ.10 కోట్లతో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. స్టేషన్ యాక్సెస్, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాళ్లు, మరుగుదొడ్లు, లిఫ్టులు, ఉచిత వైఫై తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. చెన్నై నుంచి ఈ స్టేషన్ మీదుగా నవజీవన్, జనశతాబ్ది, పినాకిని, చార్మినార్ వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు ఆమేరకు రైల్వేస్టేషన్‌లో వసతులు కల్పించాలని స్థానికులతోపాటు షార్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు పలుసార్లు రైల్వే ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. మొత్తానికి అమృత్‌భారత్ కింద రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో వీరి కల నెరవేరినట్లయ్యింది.

## క్రికెట్ విజేత తిరుపతి జట్లు

### ముగిసిన ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీలు

### రాష్ట్ర స్థాయికి పది జట్లు





క్రికెట్ విజేతలుగా నిలిచిన తిరుపతి బాలుర, బాలికల జట్లు

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1: ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీల్లో భాగంగా క్రికెట్‌లో తిరుపతి బాలిబాలికల జట్లు విజేతలుగా నిలిచాయి. స్థానిక తారకరామ మైదానం, శ్రీనివాస క్రీడా సముదాయంలో బుధ, గురువారాల్లో నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. ఏడు నియోజకవర్గాల నుంచి బాలబాలికలు పాల్గొన్నారు. కబడ్డీ తుది సమరంలో ఇరుజట్లు సమజ్జీవులుగా నిలిచాయి. అంపైర్ల నిర్ణయం మేరకు విజేతను ఎంపిక చేశారు. జిల్లా క్రీడాధికారి సయ్యద్‌సాహెబ్ ఆధ్వర్యంలో సాయంత్రం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చేతుల మీదుగా విజేత జట్లకు ట్రోఫీలు, సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా నిలిచిన పదిజట్లు రాష్ట్రస్థాయికి చేరాయి. ఈనెల 6వ తేదీ నుంచి విశాఖపట్నంలో ప్రారంభం కానున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయి.

### క్రికెట్‌లో తిరుపతి జట్ల హవా..

- క్రికెట్ బాలబాలిక విభాగాలలో తిరుపతి జట్లు విజేతలుగా నిలిచాయి.
- వాలీబాల్ బాలుర విభాగంలో చంద్రగిరి, బాలికల విభాగంలో గూడూరు విజయం సాధించాయి.
- కబడ్డీ బాలుర విభాగంలో సత్యవేడు, బాలికల విభాగంలో చంద్రగిరి గెలుపొందాయి.
- ఖోఖో బాలుర విభాగంలో గూడూరు, బాలికల విభాగంలో నగరి విజయం సాధించాయి.
- బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో సూళ్లూరుపేట, బాలికల విభాగంలో తిరుపతి జట్లు గెలుపొందాయి.

### వెంకటగిరి నియోజకవర్గంలో

## నేడు నారా భువనేశ్వరి పర్యటన

వెంకటగిరి, ఫిబ్రవరి 1: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంలో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు వెంకటగిరి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండెపోటుతో మృతి చెందిన బాధిత కుటుంబీలను ఆమె పరామర్శిస్తారన్నారు. ఉదయం 11.55 గంటలకు కలువాయిలోని బోలిగర్ల చెన్నయ్య కుటుంబాన్ని, మధ్యాహ్నం 2.30 గంటలకు రాపూరు మండలంలోని శానాయపాలెం పంచాయతీ తాతిపల్లి గ్రామంలోని సన్నిబోయిన కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారు. అనంతరం డక్కిలి, వెంకటగిరి మీదుగా తిరుపతి విమానాశ్రయం చేరుకుని, విమానంలో హైదరాబాదుకు వెళతారని వివరించారు. జనసేన, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రేపటి పర్యావరణ విద్య పరీక్ష వాయిదా

తిరుపతి(విద్య), ఫిబ్రవరి 1: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఈనెల 3న నిర్వహించాల్సిన పర్యావరణ విద్య పరీక్షను వాయిదా వేసినట్లు ఆర్ఐవో జీవీ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఇంటర్ బోర్డు సీవోఈ వీవీ సుబ్బారావు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారని ప్రకటించారు. కాగా ఈ పరీక్షను ఇదే నెల 23న ఉదయం 10గంటలకు నుంచి 1లోపు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వివరించారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ గుర్తించి తదనుగుణంగా 23న పరీక్షను నిర్వహించాలని ఆదేశించారు.

## తిరుమలలో రేపటి నుంచి ధార్మిక సదస్సు

తిరుమల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శనివారం నుంచి సనాతన ధార్మిక సదస్సు ప్రారంభం కానుంది. హిందూ ధర్మప్రచారం, పరిరక్షణ నిమిత్తం టీటీడీ ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు తిరుమలలోని ఆస్థానమండపంలో సనాతన ధార్మిక సదస్సు నిర్వహించబోతోంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 57 మంది పీఠాధి, మఠాధిపతులను, ఆధ్యాత్మిక సంస్థ ప్రతినిధులను టీటీడీ ఇప్పటికే ఆహ్వానించింది. హిందూ ధర్మప్రచారం, పరిరక్షణ, సనాతన హిందూ ధర్మవిలువల వ్యాప్తి పరచడంతో పాటు విశిష్టతను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలు, సలహాలపై సదస్సులో చర్చించనున్నారు. పీఠాధి, మఠాధిపతులకు తగిన ఏర్పాట్లు చేసేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఒకో స్వామిజీకి ఒక లైజన్ అధికారిని నియమించారు. దర్శనం, వసతి, ఆహారం, రవాణా వంటి కమిటీలతో లైజన్ అధికారి సమన్వయం చేసుకుని స్వామిజీలకు తగిన ఏర్పాట్లు చేస్తారు.

## వివాహిత హత్య కేసులో భర్త అరెస్టు

ఓజిలి, ఫిబ్రవరి 1: వీర్లగునుపాడులో గత నెల 28వ తేదీన జరిగిన వివాహిత హత్య కేసులో ఆమె భర్త వల్లూరు శివకుమార్‌ను అరెస్టు చేసినట్లు నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషనలో మీడియాకు వివరాలు తెలిపారు. బాలాయపల్లి మండలం కోటంబేడుకు చెందిన శివకుమార్‌కి ఎనిమిదేళ్ల కిందట వీర్లగునుపాడుకు చెందిన దొరసానమ్మతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోక పోవడంతో పిల్లలతో కలిసి భార్య ఐదేళ్లుగా వీర్లగునుపాడులోనే ఉంటోంది. భర్త అప్పుడప్పుడూ వచ్చి వెళుతుండేవాడు. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానం పెంచుకుని పథకం ప్రకారం పది రోజుల కిందట గ్రామానికి వచ్చాడు. వంటకోసం కట్టెలు తేవడానికి గతనెల 28వ తేదీన గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతానికి తన భార్యను, ఆమె మేనత్త మంజులమ్మను తీసుకెళ్లాడు. అక్కడ భార్యతో గొడవకు దిగి, మచ్చుకత్తితో మెడపై, తలపై విచక్షణారహితంగా నరికాడు. ఆమె కేకలు వేయడంతో మంజులమ్మ అక్కడకు రాగా, ఆమెపైనా కత్తితో దాడి చేశాడు. మరోవైపు తీవ్ర రక్తస్రావమైన దొరసానమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. వీరి కేకలకు సమీపంలోని పులి మురళి అనే వ్యక్తి రావడంతో నిందితుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసిన నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోహన్‌రావు, దొరవారిసత్రం ఎస్ఐ తిరులమరావు తమ బృందంతో నిందితుడి కోసం గాలింపు మొదలుపెట్టారు. బుధవారం నాయుడుపేట మండలం పండ్లూరు క్రాస్ రోడ్డు వద్ద శివకుమార్‌ని పట్టుకుని, అతడిచ్చిన సమాచారంతో హత్యకు ఉపయోగించిన మచ్చుకత్తిని, రక్తపు మరకలున్న టీ-షర్టును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరగా ఛేదించిన నాయుడుపేట రూరల్ సీఐ, దొరవారిసత్రం ఎస్ఐలతోపాటు హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు మోహన్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, సుధాకర్, వెంకటేష్‌లను డీఎస్పీ అభినందించారు.



నిందితుడి వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

## పెరుగుతున్న ధాన్యం ధరలు

### ఆనందంలో రైతులు



ధాన్యాన్ని లారీకి లోడ్ చేస్తున్న కూలీలు

కోట, ఫిబ్రవరి 1: ధాన్యం ధారలు నాలుగేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే పెరుగుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో ఈ ఏడాది తక్కువ మంది రైతులు బీపీటీ 5204 (పెద్ద జిలకర్ర), షుగర్ లెస్ రకం ధాన్యాన్ని సాగు చేశారు. ప్రస్తుతం వరిపైర్లు పొట్ట, వెన్నుదశలో ఉండగా, కొన్ని గ్రామాల్లో ఇప్పుడిప్పుడే కోతకు వస్తున్నాయి. ప్రస్తుతం బీపీటీ 5204 (పెద్దజిలకర్ర) ప్రారంభదశలోనే పుట్టి ధాన్యం రూ.24వేలు పలికింది. నెమ్ములు ఉన్న ధాన్యం ఎక్కువగా ఉండటంతో ఇదే ధాన్యం పుట్టి రూ.23,600 పలుకుతుంది. రెండేళ్లలో ఈ పెద్ద జిలకర్ర ధాన్యం పుట్టి రూ.17వేల నుంచి రూ.18వేల వరకు పలికి ఆగిపోయేది. ఇక తెలంగాణకే పరిమితమైన షుగర్‌లెస్ వరిసాగును నాలుగేళ్లుగా ఈ ప్రాంత రైతులు సాగు చేస్తున్నారు. ఈ ధాన్యం కూడా ప్రస్తుతం పుట్టి రూ.25వేలు పలుకుతోంది.

## రేపు వెంకటగిరిలో నీటి సరఫరాకు అంతరాయం

వెంకటగిరి, ఫిబ్రవరి 1: వెంకటగిరి మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును శుక్రవారం శుభ్రం చేయనున్నారు. దీనివల్ల ట్యాంకుకు నీటిని సరఫరా చేసే మోటర్లు నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల శనివారం నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## నేడు మారమ్మ విగ్రహ ప్రతిష్ఠ



కరపత్రాలు విడుదల చేస్తున్న చిగురుపాడు గ్రామస్తులు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 1: చిగురుపాడులోని మారమ్మ దేవస్థానంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## ఇంట్లో చోరీ: రూ.1.54లక్షల అపహరణ

గూడూరు, ఫిబ్రవరి 1: రెండో పట్టణ పరిధిలోని ఇందిరానగర్‌లో గురువారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇందిరానగర్‌లో నివాసముంటున్న దీపిక అనే మహిళ బుధవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి సమీపంలోని తల్లిదండ్రుల వద్దకెళ్లింది. గురువారం ఉదయం తన ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికెళ్లి బీరువాను పరిశీలించగా, అందులోని రూ.1.54లక్షలు కనిపించలేదు. ఈ మేరకు రెండోపట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, క్లూస్‌టీం సిబ్బంది పరిశీలించారు. విచారిస్తున్నామని సీఐ రవికిరణ్ తెలిపారు.

## ఫ్రూట్స్ డే



కోట, ఫిబ్రవరి 1: కోటలోని ప్రగతి విద్యాసంస్థల్లో గురువారం ఫ్రూట్స్ డే నిర్వహించారు. పండ్ల ఆకృతిలో ఉన్న దుస్తులను విద్యార్థులు ధరించి అలరించారు. చైర్మన్ పసుపులేటి కిషోర్, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి భాను, ఉపాధ్యాయులు మమత, నిరుపమ పాల్గొన్నారు.

## 7నుంచి భక్త సమ్మేళనం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీవరకు సూళ్లూరుపేటలో భక్త సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆచార్య భరద్వాజ సేవాసంస్థ నిర్వాహకుడు ఎంఎం చంద్రబాబు తెలిపారు. ఆచార్య ఎక్కిరాల భరద్వాజ్ 9న షిరిడీలో విశ్వ చైతన్యననుభూతిని పొందిన రోజును పురస్కరించుకుని ఏటా ఈ సమ్మేళనం నిర్వహిస్తారన్నారు.

## రామ్మూర్తి స్వామి ఆలయ హుండీ లెక్కింపు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: పట్టణంలోని మద్వేంకట రామ్మూర్తి స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. ఆరు నెలల తొమ్మిది రోజులకుగాను రూ.1,61,670 ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు అనంతకుమార్, నిర్వాహకుడు బీరక రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ యువజన జిల్లా సెక్రటరీగా భావన్



నాయుడుపేట, ఫిబ్రవరి 1: వైసీపీ యువజన జనరల్ జిల్లా సెక్రటరీగా నాయుడుపేట మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబరు భావన్ నియమితులయ్యారు. దాంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు గురువారం భావన్ పుష్పగుచ్చం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు.

కిలివేటికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న భావన్

# స్కూటర్‌ను ఢీకొన్న ట్రాక్టర్

## ఇద్దరు బీహార్ కార్మికుల మృతి



ప్రమాదస్థలంలో ట్రాక్టరు - అభి మృతదేహం - గాయపడిన రాహుల్

ఏర్పేడు, ఫిబ్రవరి 1: హఠాత్తుగా కుడివైపు తిరిగిన ట్రాక్టరును ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు గాయాలపాలైన సంఘటన గురువారం రాత్రి ఏర్పేడు మండలంలో చోటు చేసుకుంది. సీఐ శ్రీరామ శ్రీనివాసులు కథనం మేరకు... బీహార్‌కు చెందిన యువకులు రోహిత్, అభి, రాహుల్ రేణిగుంటలో వుంటూ వికృతమాల వద్ద ఉన్న డిక్సన్ పరిశ్రమలో రోజువారీ కార్మికులుగా పనిచేస్తున్నారు.గురువారం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై రేణిగుంటకు వెళుతుండగా ఏపీఐఐసీ భవనం వద్ద వికృతమాల వైపు వెళుతున్న ట్రాక్టర్ హారన్, సిగ్నల్స్ లేకుండా కుడివైపు సడన్‌గా తిరగడంతో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రోహిత్(19), అభి(18) అక్కడికక్కడే మృతి చెందారు. రాహుల్(19) కుడికాలుకు గాయమైంది.సీఐ శ్రీరామ శ్రీనివాసులు, ఎస్ఐ జిలాని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. గాయపడిన రాహుల్‌ను 108అంబులెన్సులో తిరుపతి రుయాస్పత్రికి తరలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## వ్యవసాయ శాఖ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: శ్రీకాళహస్తి మండల వ్యవసాయ శాఖలో ఒప్పంద ఉద్యోగి శ్రీలక్ష్మి(29) ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గురువారం వెలుగు చూసింది. తిరుపతిలో నివాసముండే శ్రీలక్ష్మి ఇనగలూరులోని రైతు భరోసా కేంద్రంలో మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. మూడు రోజుల క్రితం తిరుపతి సమీపంలో గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. అయితే ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపించిన కారణాలు తెలియరాలేదు.

## వరకట్న వేధింపులపై కేసు నమోదు

ఏర్పేడు, ఫిబ్రవరి 1: అదనపు కట్నం తేవాలని భర్తతో పాటు ఆయన కుటుంబ సభ్యులు వేధిస్తున్నారని ఓ మహిళ ఏర్పేడు పోలీసులకు గురువారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు.....మన్న సముద్రం గ్రామానికి చెందిన లక్ష్మీదేవిని 2022లో తిరుపతికి చెందిన బాలకృష్ణకు ఇచ్చి పెళ్లి చేశారు. పెళ్లి సమయంలో రూ.5లక్షల కట్నం, 20 సవర్ల బంగారు పెట్టారు.మూడు నెలల పాటు కాపురం సజావుగా సాగింది. అనంతరం లక్ష్మీదేవిని మరింత కట్నం తేవాలని భర్త బాలకృష్ణతో పాటు కుటుంబ సభ్యులు వేధించేవారు. మనస్థాపానికి గురైన లక్ష్మీదేవి పోలీసులకు గురువారం సాయంత్రం ఫిర్యాదు చేసింది.బాలకృష్ణతో పాటు ఆయన కుటుంబసభ్యులు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీరామ శ్రీనివాసులు తెలిపారు.

## ఉద్యాన పంటలతో అధిక లాభాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: ఉద్యాన పంటలతో అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని కలవగుంటలో రైతులకు ఉద్యాన పంటలపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటల దిగుబడి, లాభాలపై అవగాహన కల్పించారు.అనంతరాజుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గోపాల్, శాస్త్రవేత్తలు మధుమతి, ప్రతాప్,రాజశేఖర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వన్నెరెడ్ల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం

ఏర్పేడు, ఫిబ్రవరి 1: వన్నెరెడ్ల అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. ఏర్పేడు మండలం దుర్గిపేరిలో ఆయన గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.వైసీపీ నాయకులు మునిరెడ్డి, దామోదర్‌రెడ్డి, మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానగిరి వద్ద పనులు వేగవంతం చేయండి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞానగిరి వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు సూచించారు. విజ్ఞానగిరి కింద ఆరంభంలో వినాయక స్వామి మండపం పనులను గురువారం ఆయన పరిశీలించారు.ఈఈ నూకరత్నం, డీఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: ముక్కంటి ఆలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ముందుగా కలశస్థాపన చేసి భక్తుల నుంచి సంకల్పం స్వీకరించారు. వివిధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం స్వర్ణ కవచాలంకృతంగా అలంకరించారు. పసుపు వర్ణ పూలు, ముడి సెనగల దండలను భక్తులు సమర్పించారు. వేదమంత్రాలు మధ్య ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

## చిన్నారి క్యాన్సర్ పేషెంటుకు సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న వినుత

తొట్టంబేడు, ఫిబ్రవరి 1: బ్లడ్ కాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి భానుప్రకాష్‌కు జనసేన నియోజకవర్గ ఇంచార్జి కోటా వినుత రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. తొట్టంబేడు మండలంలోని కాసరం గ్రామంలో ఇంటింటి ప్రచారానికొచ్చిన వినుత దృష్టికి భానుప్రకాష్ సమస్యను తండ్రి ప్రభాకర్ తీసుకువచ్చాడు. దీంతో గురువారం ఆ చిన్నారి కుటుంబ సభ్యులకు రూ.20వేల చెక్కును అందజేశారు.మండల జనసేన ఇంచార్జి పేట చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మా భూమిని ఆక్రమిస్తున్నారు!

రేణిగుంట,ఫిబ్రవరి 1: కరకంబాడి రెవిన్యూ గ్రామ లెక్కదాఖలాలోని సర్వేనంబర్ 153/1లో తమ కుటుంబానికి వున్న 44.95 సెంట్ల భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్.రవిబాబు కోరారు. ఈ విషయమై గురువారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

## నిధుల దుర్వినియోగంపై షోకాజ్ నోటీసులు

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 1: నిధుల దుర్వినియోగం విషయంలో బాధ్యులకు అధికారులు షోకాజ్ నోటీసులు గురువారం జారీ చేశారు. వరదయ్యపాళెం మండలం ఇందిరానగర్ పంచాయతీకి చెందిన ఆడిపూడి ఆశ, గుత్తి త్యాగరాజు సీఎల్ఎన్‌పల్లి పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన గూడూరు డివిజన్ పంచాయతీ అధికారిని విచారణ అధికారిగా నియమించారు. ఆయన విచారణ చేసి నివేదిక అందజేశారు. ఈ విషయమై పూర్వపు పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, ఇందిరానగర్ పంచాయతీ మాజీ సర్పంచ్ ఆర్.రసూల్‌సాహెబ్, ప్రస్తుత సర్పంచ్ నల్లా వీరభద్రయ్యను వివరణ కోరుతూ గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల లోపు వివరణను సమర్పించాలని లేని పక్షంలో లభ్యమైన రికార్డుల మేరకు క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారం

ఏర్పేడు, ఫిబ్రవరి 1: ఏర్పేడు మండలం జంగాలపల్లి దళితవాడలో నీటి సమస్య పరిష్కారమైంది.అక్కడ ఉన్న చేతిబోరు తుప్పు పట్టి పనిచేయకపోవడంతో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడేవారు. సర్పంచ్ బుర్ర నారాయణ ఆధ్వర్యంలో గురువారం కొత్తపైపులను వేసి నీటి సమస్యను పరిష్కరించారు.

## ఒక్కసారి అవకాశం కల్పించండి

సత్యవేడు, ఫిబ్రవరి 1: సత్యవేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికులకు అవకాశం కల్పించాలని పార్టీ దళిత నాయకుడు, మాజీ ఎంపీటీసీ రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎక్కడి నుంచో అభ్యర్థిని తీసుకొచ్చి ఇక్కడ నిలబెట్టడం బదులు పార్టీనే నమ్ముకున్న, స్థానికుడైన తనకు ఒక్కసారి అవకాశం కలిపించాలని అభ్యర్థించారు.

# బీసీలు ఆత్మగౌరవంతో బతకాలంటే టీడీపీని గెలిపించుకోవాలి



జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి - హాజరైన జనం

తొట్టంబేడు, ఫిబ్రవరి 1: బీసీలు ఆత్మగౌరవంతో బతకాలంటే రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు.తొట్టంబేడు పంచాయతీలో గురువారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్‌టీఆర్ తరువాత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. బీసీలకు టీడీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం 24శాతానికి తగ్గించడం చూస్తే వారిని జగన్ ఎంత అణగదొక్కుతున్నారో అర్థమవుతుందన్నారు. కుల వృత్తులను నమ్ముకొని జీవిస్తున్న బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూస్తున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో బీసీలంతా కలిసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతినాయుడు, రెడ్డివారి గురవారెడ్డి,దశరధాచారి, ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్, కార్యదర్శులు రేణుకాదేవి, ఉమేష్‌రావు, మునస్వామి, మిన్నల్‌రవి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సదాశివం, నాయకులు మునిరాజనాయుడు, చెంచయ్యనాయుడు, ప్రతాప రెడ్డి, హరిబాబు, వెంకటరమణ,ఎంఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కుటుంబసభ్యులకు పరామర్శ



సురేష్ నాయుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎస్సీవీ నాయుడు - వెంకటేశ్‌కు నివాళులర్పిస్తున్న రాజేష్ నాయుడు

తొట్టంబేడు, ఫిబ్రవరి 1: టీడీపీ నాయకుడు కాటుకోట సురేష్ నాయుడికి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు నివాళులర్పించారు.తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాళెం పంచాయతీకి చెందిన సురేష్ నాయుడి ఇంటికి వెళ్లిన ఎస్సీవీ నాయుడు ఆయన భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.అలాగే కాసరం పంచాయతీ గొట్టిపూడి ఎస్టీకాలనీలో టీడీపీ వార్డు సభ్యురాలు సూరమ్మ కుమారుడు వెంకటేశ్ ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి న టీడీపీ నాయకుడు డాక్టర్ పోతుగుంట రాజేష్‌నాయుడు ఆయన అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు గాలి మురళినాయుడు, ప్రకాష్‌నాయుడు,ఉన్నం వాసుదేవనాయుడు, ప్రసాద్ నాయుడు, భాస్కర్ నాయుడు,రాఘవులు, హరీష్ పాల్గొన్నారు.

# రెండేళ్లకే లేచిపోయిన కాంపాళెం తారు రోడ్డు



రోడ్డు మధ్యలో ఉన్న గుంతలు - బ్రిడ్జి చివరి భాగంలో ఏర్పడిన గుంత

బుచ్చినాయుడుకండ్రిగ, ఫిబ్రవరి 1:బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని కాంపాళెం తారు రోడ్డు వేసిన రెండేళ్లకే లేచిపోయింది. 2021లో రూ.1.09కోట్లతో శ్రీకాళహస్తి - తడ రోడ్డు నుంచి రెండు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మించారు. అయితే అప్పట్లోనే రోడ్డు నాసిరకంగా నిర్మించారని గ్రామస్థులు అభ్యంతరాలు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డులో రెండుమూడు చోట్ల లేచిపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జి నిర్మించిన చోట తారు రోడ్డు ఎత్తుగా ఉండటం వలన వర్షం వస్తే బ్రిడ్జి మీద నీరు బయటకు పోవడానికి అవకాశం లేకపోవడంతో తారు రోడ్డు లేచి పోయి పెద్ద గుంతగా ఏర్పడింది. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరినప్పటికి పట్టించుకోలేదని ప్రజలు తెలిపారు.

# తరలిపోతున్న తెల్ల బంగారం

- స్వర్ణముఖి నుంచి పగలు ట్రాక్టర్లతో గుట్టుగా డంపింగు
- రాత్రివేళ టిప్పర్ల ద్వారా చెన్నైకి తరలింపు



గోవిందవరం సబ్‌స్టేషన్ వెనుకభాగంలో ఇసుక డంప్

ఏర్పేడు, ఫిబ్రవరి 1:స్వర్ణముఖి నుంచి ఇసుక పక్క రాష్ట్రానికి తరలిపోతోంది.ఏర్పేడు మండలంలో వైసీపీ నాయకులు స్వర్ణముఖి ప్రాంతం నుంచి ఇసుకను పగటివేళ ట్రాక్టర్లతో గట్టుకు చేర్చుకుంటున్నారు. ఆ ఇసుకను ఎక్స్‌కవేటర్ల సాయంతో టిప్పర్లకు నింపి రాత్రి సమయంలో చెన్నైకి తరలిస్తున్నారు. రోజుకు 10 టిప్పర్ల వరకు చెన్నైకి తరలిపోతున్నట్లు చెబుతున్నారు.వారం రోజులుగా ఈ దందా సాగుతున్నా పోలీసులు, మైనింగ్ అధికారులు పట్టించుకోవడంలేదు.గోవిందవరం, మునగలపాళెం గ్రామాల మధ్య వెళుతున్న స్వర్ణముఖి నది నుంచి ఇసుకను వైసీపీ నాయకులు ట్రాక్టర్ల ద్వారా గోవిందవరం వద్ద ఉన్న సబ్‌స్టేషన్ వెనుక భాగాన డంప్ చేసుకుంటున్నారు. అక్కడినుంచి రాత్రి వేళలో రోజుకు పది టిప్పర్ల ద్వారా చెన్నైకి ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక టిప్పరు ఇసుక రూ.40వేలకు అమ్ముతున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో సుమారు 6 గ్రామాలకు చెరువులు లేవు. కేవలం స్వర్ణముఖి నదికి ఆనుకుని ఉన్న బోర్లే ఈ గ్రామాల్లో ఉన్న పంట భూములకు దిక్కు. స్వర్ణముఖి ప్రాంతంలో ఇసుకను తోడేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో పంటలకు సాగునీరందడంలేదని రైతులు వాపోతున్నారు. గోవిందవరం, మునగలపాళెం గ్రామాల సరిహద్దులో ఉన్న స్వర్ణముఖి ప్రాంతాల్లో తరలిపోతున్న ఇసుకను అరికట్టి రైతులను ఆదుకోవాలని మునగలపాళెం, గోవిందరం, వికృతమాల, పాపానాయుడు పేట, మడిబాక, రాజులకండ్రిగ, ఎండీపుత్తూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కేవీబీపురం, ఫిబ్రవరి1: మండలంలోని ఆరె గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఓ కారు ఢీకొంది. ఏఎస్ఐ లోకనాధం కథనం ప్రకారం.... కొత్తూరు గ్రామానికి చెందిన మునస్వామి(45) ద్విచక్ర వాహనంపై దిగువపుత్తూరు వెళ్తుండగా పిచ్చాటూరు నుండి శ్రీకాళహస్తి వైపు వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మునస్వామికి తీవ్ర గాయాలు కావడంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈ యేడాదైనా నిర్మాణం పూర్తయ్యేనా?



అసంపూర్తిగా కోవనూరు పాఠశాల

కేవీబీపురం,ఫిబ్రవరి 1: మండలంలోని కోవనూరు జడ్పీ పాఠశాల నిర్మాణం ఈ యేడాదైనా పూర్తవుతుందా అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి సంవత్సర కాలంగా అసంపూర్తి నిర్మాణాలతోనే దర్శనమిస్తోంది. ఈ పాఠశాలను నమ్ముకుని పాత పాఠశాలను ఖాళీ చేశారు. అయితే విద్యార్థులకు తరగతి గదులు చాలక వరండాల్లోనే పాఠ్యాంశాలను బోధిస్తున్నారు.పక్కపక్కనే వరండాలో పాఠాలు చెప్పడం కూడా కష్టంగా ఉంటోందని, విద్యార్థులకు సరిగా అర్థం చేసుకునే పరిస్థితి లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్కూలు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## స్త్రీ, శిశు మరణాలను తగ్గించాలి

వరదయ్యపాళెం, ఫిబ్రవరి 1: పిల్లలు, గర్భవతులు, బాలింతలు రక్తహీనతతో చనిపోకుండా చూడడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని జిల్లా టాస్క్‌ఫోర్సు డీపీఎంవో డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం వరదయ్యపాళెం మండలంలోని కారిపాకం సచివాలయ పరిధిలో రక్తహీనతతో ఉన్న విద్యార్థులను, గర్భవతులను గుర్తించి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులను అందజేశారు.గణాంక అధికారి నాగేంద్ర కుమార్, నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్ అధికారి పి.ప్రకాష్, డీపీహెచ్ఎన్ బేబీరాణి, వరదయ్యపాళెం వైద్యాధికారి ఉదయ్‌కుమార్,సీహెచ్‌వో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా చేతిబోరు



వరదయ్యపాళెం, ఫిబ్రవరి 1: వరదయ్యపాళెం మండలం ఇందిరానగర్‌లో ఉన్న ఎంపీపీ పాఠశాలలో చేతిబోరు నిరుపయోగంగా మారింది. ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో గతంలో ఈ బోరును ఏర్పాటు చేశారు. అయితే అది క్రమంగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి బోరును ఉపయోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

## 'సిద్ధం' ఫ్లెక్సీలు తొలగించాలి : జనసేన



కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జన సైనికులు

తిరుపతి (కొర్లగుంట), ఫిబ్రవరి 1 : ముఖ్యమంత్రి జగన్ ఫొటోతో నగరంలో ఏర్పాటు చేసిన సిద్ధం ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి కిరణ్‌రాయల్, నగరాధ్యక్షుడు రాజారెడ్డి బృందం కమిషనర్ అతిథిసింగ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు కార్యాలయం ముందు బైఠాయించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయడం దారుణమని మండిపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ సిద్ధం ఫ్లెక్సీలకు అనుమతి ఎవరు ఇచ్చారు.. చలానా రుసుం ఎవరు చెల్లించారో తెలియజేయాలని కోరారు. లేకపోతే తమ పార్టీ తరఫున 'యుద్ధం' ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతిపక్షాల బ్యానర్ల ఏర్పాటుకు ఎన్నో ఆంక్షలు పెడతారని, మరి అధికార పార్టీకి నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జి, హేమకుమార్, లక్ష్మీ, కొండా రాజమోహన్, రాజేష్ ఆచారి, దినేష్‌జైన్, మునస్వామి, మనోజ్, హేమంత్, ఆది, పురుషోత్తంరాయల్, వంశీ, సుబ్బ, సాయి, పురుషోత్తం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మల ఆలయంలో శాస్త్రోక్తంగా బాలాలయ స్థాపన



కలశాలతో ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు - గంగమ్మ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఏడు గంగమ్మల ఆలయంలో గురువారం బాలాలయ స్థాపన ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. ముందుగా ముక్కంటి ఆలయ వేద పండితులు కలశస్థాపనతో సంకల్ప పూజలు చేశారు. అనంతరం కలశాలను శిరస్సుపై దాల్చి ఆలయంలో ప్రదక్షిణ చేశారు. అనంతరం కలశ జలాలతో అమ్మవారి మూలమూర్తిని అభిషేకించి ప్రత్యేక పూజలు చేసి బాలాలయ స్థాపన క్రతువును నిర్వహించారు.ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధాన అర్చకులు దక్షిణామూర్తి, అధికారులు కుమార్, సూర్యప్రసాద్, వేద పండితులు అర్ధగిరి తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిస కావద్దు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ నాగరాజు

ఏర్పేడు, ఫిబ్రవరి 1: మత్తుకు బానిస కావద్దని రాస్ మత్తు పదార్థాల పునరావాస కేంద్రం కౌన్సిలర్ నాగరాజు, పీర్ ఎడ్యుకేటర్ దామోదరం సూచించారు. ఏర్పేడు మునగలపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మత్తుపదార్థాల నివారణపై వారు అవగాహన కల్పించారు. కొంత మంది విద్యార్థులు పొగ తాగడానికి అలవాటు పడుతున్నారని చెప్పారు. మరికొంతమంది ప్రాణాంతకమైన మత్తుపదార్థాలకు బానిసలై కుటుంబాలకు దూరమవుతున్నారన్నారు. అలాంటి వారిని రాస్ పునరావాస కేంద్రానికి తరలించి ట్రీట్‌మెంట్, కౌన్సిలింగ్ థెరపీ ద్వారా మత్తు నుంచి విముక్తి కలిగిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజవేలు, ఉపాధ్యాయులు వనజాక్షి, రాస్ డైరెక్టర్ అన్నాదురై, కౌన్సిలర్ శబరిదేవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో ఒకరి అరెస్టు

తొట్టంబేడు, ఫిబ్రవరి 1: అక్రమంగా 11మద్యం బాటిళ్లు తరలిస్తున్న పవనవారికండ్రిగకు చెందిన అశోక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు.

## వేధింపులు మానుకోవాలి: ఆర్పీలు


నిరసన తెలుపుతున్న మెప్మా ఆర్పీలు

గూడూరు, ఫిబ్రవరి 1: అర్బన్ మెప్మా కార్యాలయంలో పనిచేస్తున్న తమపై సిటీమిషన్ మేనేజర్ వేధింపులను మానుకోవాలని రిసోర్స్ పర్సన్ (ఆర్పీ)లు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనేజర్ తమకు సక్రమంగా జీతాలు వచ్చేందుకు సహకరించడం లేదన్నారు. అడిగిన వారిపై వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. మహిళ అయి ఉండి, ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు విచారణ చేసి, న్యాయం చేయాలని కోరారు. విజయ, సుమతి, వరలక్ష్మి, చంద్రకళ, ఆసీఫా, భవాని, మంజుల, సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బడా బాబులకు మేలు చేసేలా బడ్జెట్: కాంగ్రెస్


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

గూడూరు, ఫిబ్రవరి 1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా బాబులకు మేలు చేసేలా ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంటా శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి ప్రయోజనాలు చూపలేదన్నారు. ఇక రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న న్యాయయాత్రను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఆయన వాహనంపై రాళ్లతో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పూల చంద్రశేఖర్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాగ్రత్తగా వాహనాలు నడపండి


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ పాపారావు

గూడూరు, ఫిబ్రవరి 1: జాగ్రత్తగా వాహనాలు నడపాలని వాహనదారులకు పట్టణ సీఐ పాపారావు సూచించారు. గురువారం టవర్‌క్లాక్ సెంటర్ వద్ద రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్రవాహనాలను నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎంవీఐ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్నీ ఇబ్బందులే: జనసేన


స్థానికురాలికి కరపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 1: వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులు పడుతున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం నరసయ్యగుంట, సనత్‌నగర్ ప్రాంతాల్లో జనసేన ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఎన్నికల సమయంలో మద్యపానం నిషేధం అని చెప్పి, నాసిరకం మద్యం అమ్మకాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇంద్రవర్ధన్, సాయికిరణ్, శివకుమార్, సనత్ వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఈఈకి సన్మానం



గూడూరు, ఫిబ్రవరి 1: గోగినేనిపురంలోని విద్యుత్‌కార్యాలయంలో గురువారం ఈఈ ఇస్మాయిల్ అహ్మద్‌ను ఏపీఈఈయూనియన్-1104 నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ ఇస్మాయిల్ ఎస్ఈగా పదోన్నతి పొందడంతో సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రాజు, తదితరులతో పాటు జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు సత్కారం

గూడూరు, ఫిబ్రవరి 1: అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన తహసీల్దారు లీలారాణిని ఆమె కార్యాలయంలో గురువారం పలువురు సన్మానించారు. వీరిలో.. వీరుబోయిన గోపాలకృష్ణయాదవ్, జహంగీర్ తదితరులున్నారు.

## క్రికెట్ పోటీల్లో తడకు ద్వితీయ స్థానం


ట్రోఫీ అందజేస్తున్న డీఎస్‌డీవో సయ్యద్ సాహెబ్

తడ, ఫిబ్రవరి 1: ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి క్రికెట్, కబడ్డీ పోటీల్లో తడ మండలానికి ద్వితీయ స్థానం దక్కింది. తిరుపతిలో ఈ పోటీలు జరగ్గా, గురువారం జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి సయ్యద్ సాహెబ్ చేతుల మీదుగా బహుమతులను క్రీడాకారులు అందుకున్నారు. వీరిని ఎంపీపీ కొలవి రఘురెడ్డి, సర్పంచులు అభినందించారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### ఎంఈవోకి మధ్యాహ్న భోజన కార్మికులు


ఎంఈవో శాంతికి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 1: తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శాంతికి వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ.. సీఎం జగన్ తన పాదయాత్ర సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు రూ.10వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని చెప్పారు. ఆ హామీని తక్షణమే నెరవేర్చాలని కోరారు. నాయకులు వాణి, రజియా, వెంకటేశ్వర్లు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'సామాజిక తనిఖీ' సభ

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 1: మండలంలోని 20 పంచాయతీల్లో 2022 ఏప్రిల్ ఒకటి నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ మేరకు నీలకంఠేశ్వర రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపీడీవో కార్యాలయంలో సభ జరుగుతుందన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న జనసేన నాయకులు

## జగన్ రెడ్డి చేష్టల మాటేమిటి
## నేదురుమల్లి: జనసేన

వెంకటగిరి, ఫిబ్రవరి 1: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు మతిస్థిమితం లేని జగన్‌రెడ్డి చేష్టల మాటేమిటి అని వెంకటగిరి వైసీపీ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని శ్రీకృష్ణదేవరాయ కాపు, బలిజ సంక్షేమసేవా సంఘం అధ్యక్షుడు, జనసేన నాయకుడు తోటా కృష్ణయ్య ప్రశ్నించారు. తూర్పువీధిలో కొత్తగా ప్రారంభించిన పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల జనసేన అధినేతపై నేదురుమల్లి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. టీడీపీ, జనసేన కలయికతో ఓటమి భయం పట్టుకున్న జగన్మోహన్‌రెడ్డికి మతి భ్రమించి.. ఉద్యోగులను బదిలీ చేసినట్లు వైసీపీ నేతలను కూడా బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి నాయకత్వం కింద పనిచేసే నాయకులు కూడా పవన్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని చెప్పారు. నాయకులు రాధ, రామారావు, అనీల్, కోనా రవిశంకర్, కందాల తిరుపాల్, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● టీడీపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పాశం పిలుపు


సమావేశంలో ప్రసంగిస్తున్న సునీల్‌కుమార్

కోట, ఫిబ్రవరి 1 : వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీడీపీ శ్రేణులకు గూడూరు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. కోటలో గురువారం రాత్రి కోట, వాకాడు, చిట్టమూరు మండలాల బూత్ కన్వీనర్లతో ఆయన సమీక్షించారు. ప్రధానంగా.. సీఎం జగన్‌రెడ్డి.. సైకోపాలన ప్రజలు తెలుసుకోవాలంటే ప్రతి బూత్ కన్వీనర్ ప్రతి ఇంటి గడప తొక్కాలన్నారు. ఇప్పటినుంచే సైనికుల్లా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి కుమారి మాట్లాడుతూ.. గూడూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నిర్లక్ష్యాన్ని వీడి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట, చిట్టమూరు మండలాల కన్వీనర్లు సర్వోత్తమరెడ్డి, కిషోర్‌నాయుడు, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్, తీగల సురేష్‌బాబు, వాకా విజయభాస్కర్‌రెడ్డి, నల్లారెడ్డి రాజేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యం: టీడీపీ


అశోక్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న టీడీపీ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 1: అంబేడ్కర్ ఆశయాలు చంద్రబాబుతోనే సాధ్యమవుతాయని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. నెల్లూరుకు చెందిన టీడీపీ నాయకుడు అశోక్‌కుమార్ ఇచ్ఛాపురం నుంచి తిరుమల వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం గూడూరుకు చేరుకోగా స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు నిర్వీర్యం అయ్యాయని చెప్పారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సీఎంగా గెలిచి ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలుస్తారని ఈ పాదయాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, నరసింహులు, రవీంద్రరెడ్డి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు. కాగా.. స్థానిక టీడీపీ కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై గూడూరు పట్టణం, మండలం, చిల్లకూరు మండలం నాయకులకు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. బనిగిసాహెబ్‌పేటలో పాశం సతీమణి సంధ్యారాణి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. మట్టం శ్రావణి, నూర్జహాన్, గుండాల లీలావతి, శ్రీదేవి, కల్పన, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బాలాయపల్లి వైసీపీలో వర్గపోరు మరోమారు బహిర్గతం


సమావేశంలో ప్రసంగిస్తున్న రామ్‌కుమార్ రెడ్డి

బాలాయపల్లి, ఫిబ్రవరి 1: మండలంలోని వైసీపీలో వర్గపోరు మరోమారు బహిర్గతమైంది. గురువారం స్థానిక సచివాలయం వద్ద నిర్వహించిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు వర్గాలు డుమ్మాకొట్టాయి. ఈ సందర్భంగా రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసరా కార్యక్రమానికి వెళ్లొద్దంటూ తమవాళ్లు కొందరు దొంగదారుల్లో ఫోన్లు చేసినా ఇంతమంది రావడం జగనన్నపై మీకున్న నమ్మకంఅర్థమవుతోందని చెప్పారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రమీలారాణి, వెందోటి కార్తిక్ రెడ్డి, రాయి దేవికా చౌదరి, వానా పార్వతి, పల్లంటి రాంబాబు, బావనపల్లి వెంకటసుబ్బయ్య, వెందోటి సుప్రజ, కాటూరు రామతులసి పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధాన్యం ధరలు

### ఆనందంలో రైతులు


ధాన్యాన్ని లారీకి లోడ్ చేస్తున్న కూలీలు

కోట, ఫిబ్రవరి 1: ధాన్యం ధరలు నాలుగేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది ప్రారంభంలోనే పెరుగుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో ఈ ఏడాది తక్కువ మంది రైతులు బీపీటీ 5204 (పెద్ద జిలకర్ర), షుగర్ లెస్ రకం ధాన్యాన్ని సాగు చేశారు. ప్రస్తుతం వరిపైర్లు పొట్ట, వెన్నుదశలో ఉండగా, కొన్ని గ్రామాల్లో ఇప్పుడిప్పుడే కోతకు వస్తున్నాయి. ప్రస్తుతం బీపీటీ 5204 (పెద్దజిలకర్ర) ప్రారంభ దశలోనే పుట్టి ధాన్యం రూ.24వేలు పలికింది. నెమ్ములు ఉన్న ధాన్యం ఎక్కువగా ఉండటంతో ఇదే ధాన్యం పుట్టి రూ.23,600 పలుకుతుంది. రెండేళ్లలో ఈ పెద్ద జిలకర్ర ధాన్యం పుట్టి రూ.17వేల నుంచి రూ.18వేల వరకు పలికి ఆగిపోయేది. ఇక తెలంగాణకే పరిమితమైన షుగర్‌లెస్ వరిసాగును నాలుగేళ్లుగా ఈ ప్రాంత రైతులు సాగు చేస్తున్నారు. ఈ ధాన్యం కూడా ప్రస్తుతం పుట్టి రూ.25వేలు పలుకుతోంది.

# సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ

● 'అమృత్ భారత్' కింద రూ.10 కోట్లతో కొత్త హంగులు


రైల్వేస్టేషన్ ముందు భాగంలో జోరుగా జరుగుతున్న పనులు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద ఎంపిక చేయడంతో రూ.10 కోట్లతో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. స్టేషన్ యాక్సెస్, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాళ్ళు, మరుగుదొడ్లు, లిఫ్టులు, ఉచిత వైఫై తదితర సౌకర్యాలను కల్పించనున్నారు. చెన్నై నుంచి ఈ స్టేషన్ మీదుగా నవజీవన్, జనశతాబ్ది, పినాకిని, చార్మినార్ వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికులు ఆమేరకు రైల్వేస్టేషన్‌లో వసతులు కల్పించాలని స్థానికులతోపాటు షార్ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాపారులు పలుసార్లు రైల్వే ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. మొత్తానికి అమృత్‌భారత్ కింద రైల్వేస్టేషన్ ఎంపిక కావడంతో వీరి కల నెరవేరినట్లయ్యింది.

## రేపు వెంకటగిరిలో నీటి సరఫరాకు అంతరాయం

వెంకటగిరి, ఫిబ్రవరి 1: వెంకటగిరి మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును శుక్రవారం శుభ్రం చేయనున్నారు. దీనివల్ల ట్యాంకుకు నీటిని సరఫరా చేసే మోటర్లు నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల శనివారం నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## తూములకు అడ్డుగా
# మట్టి బస్తాలు

### సాగునీటికి ఇబ్బంది పడుతున్నామన్న తిరుమూరు రైతులు



వాకాడు, ఫిబ్రవరి 1: తూములకు అడ్డుగా మట్టి బస్తాలు వేయడంతో సాగునీటికి ఇబ్బంది పడుతున్నామని తిరుమూరు ఆయకట్టు మాజీ అధ్యక్షుడు కేసీవీ రమణయ్య, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 60 ఏళ్లగా పులికాలువ నుంచి వచ్చే సాగునీటిని తిరుమూరు, మల్లాం చెరువులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా సమానంగా వినియోగించుకుంటున్నామన్నారు. పదేళ్ల కిందట మల్లాం ఆయకట్టు రైతులు సాగునీటిని రానివ్వకుండా అడ్డుకట్టలు కడితే తిరుమూరు రైతులు వెళ్లి తొలగించారన్నారు. ఆ సమయంలో ఇరువర్గాల రైతుల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలు అయ్యాయన్నారు. దాంతో పోలీసులు గస్తీ ఏర్పాటు చేసి తిరుమూరు ఆయకట్టుకు అందించాల్సిన నీటిని అధికారులు పంపిణీ చేయడంతో సమస్య సర్దుమణిగిందన్నారు. తాజాగా ఇపుడు తూములకు అడ్డుగా మల్లాం రైతులు మట్టి బస్తాలను వేసి, తిరుమూరు చెరువుకు సాగునీటిని రాకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. ఈ సమస్యపై ఇప్పటికే ఇరిగేషన్ అధికారులకు, తహసీల్దార్‌కు, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఇకనైనా అధికారులు చొరవచూపి తూములకు అడ్డంగా ఉన్న మట్టి బస్తాలను తొలగించాలన్నారు. లేకుంటే మళ్లీ రైతుల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని వివరించారు.

## నేడు మారమ్మ విగ్రహ ప్రతిష్ఠ


కరపత్రాలు విడుదల చేస్తున్న చిగురుపాడు గ్రామస్తులు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 1: చిగురుపాడులోని మారమ్మ దేవస్థానంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

# ఆశ, అంగన్‌వాడీ వర్కర్లకు ఆయుష్మాన్ భారత్ వర్తింపు

### జిల్లాలో 6169కుటుంబాలకు లబ్ధి ● కేంద్ర మధ్యంతర బడ్జెట్‌లో వర్తింపు

తిరుపతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్ కారణంగా ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు ఆయుష్మాన్ భారత్ పథకానికి అర్హులయ్యారు. జిల్లాలో 6169 ఆశా, అంగన్‌వాడీ వర్కర్ల కుటుంబాలకు దీనివల్ల లబ్ధి కలగనుంది. కేంద్ర ప్రభుత్వం 2018 ఏప్రిల్ నుంచీ దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద కుటుంబాలకు వైద్య అవసరాల కోసం ఆయుష్మాన్‌భారత్ కార్డులు జారీ చేస్తోంది. ఆరోగ్య పరమైన అవసరాలకు ఈ కార్డు ద్వారా రూ. 5 లక్షల వరకూ వైద్య సేవలు ఉచితంగా పొందడానికి ఈ పథకం వీలు కల్పిస్తోంది. అయితే ఇప్పటి వరకూ ఈ పథకానికి ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు అర్హులు కారు. తాజా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వీరిని కూడా ఆ పథకం పరిధిలోకి తీసుకొచ్చింది.జిల్లాలో ప్రస్తుతం వైద్య శాఖ పరిధిలో 1705 మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. అలాగే 2425 మంది అంగన్‌వాడీ వర్కర్లు, మరో 2041 మంది అంగన్‌వాడీ హెల్పర్లు కలసి 4464 మంది వున్నారు. మూడు కేటగిరీలకు చెందిన వారు మొత్తం 6169 మంది ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి చేరనున్నారు. తద్వారా వారి కుటుంబాలకు అవసరమైన సందర్భాల్లో రూ. 5 లక్షల వరకూ విలువైన వైద్య సేవలను ఆస్పత్రుల్లో పొందడానికి వీలుంటుంది. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల పరిధిలో వున్న ఈ వర్కర్లు నిజానికి ఆయా రంగాల్లో ప్రజలకు విశేష సేవలందిస్తున్న సంగతి తెలిసిందే. తాజా కేంద్ర బడ్జెట్ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపజేయడం ఆ వర్గాలకు కొంత ఊరటనిచ్చినట్టవుతోంది. కాగా ఇతర రాష్ట్రాల్లో ఆయుష్మాన్ భారత్ పథకం చురుగ్గా అమలవుతుండగా ఏపీలో మందకొడిగా సాగుతోందని సమాచారం. ఇతర రాష్ట్రాల్లో అర్హత పొందిన కుటుంబంలో ప్రతి ఒక్కరికీ విడిగా కార్డు జారీ చేస్తుండగా ఏపీలో మాత్రం కుటుంబానికి ఒక కార్డు చొప్పున జారీ చేస్తున్నారు. పనిలోపనిగా దీన్ని సరిచేయాల్సిన అవసరముంది.

## ఇంట్లో చోరీ: రూ.1.54లక్షల అపహరణ

గూడూరు, ఫిబ్రవరి 1: రెండో పట్టణ పరిధిలోని ఇందిరానగర్‌లో గురువారం ఓ ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఇందిరానగర్‌లో నివాసముంటున్న దీపిక అనే మహిళ బుధవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి సమీపంలోని తల్లిదండ్రుల వద్దకెళ్లింది. గురువారం ఉదయం తన ఇంటికి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికెళ్లి బీరువాను పరిశీలించగా, అందులోని రూ.1.54లక్షలు కనిపించలేదు. ఈ మేరకు రెండోపట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలాన్ని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, క్లూస్‌టీం సిబ్బంది పరిశీలించారు. విచారిస్తున్నామని సీఐ రవికిరణ్ తెలిపారు.

## ఎంపీడీవోల
## బాధ్యతల స్వీకరణ

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 1: వెంకటగిరి ఎంపీడీవోగా నీలకంఠేశ్వరరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెనుమూరు మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

**పెళ్లకూరు:** ఎంపీడీవోగా కె.సురేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. తొట్టంబేడు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

## క్రికెట్ విజేత తిరుపతి జట్లు

● ముగిసిన ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీలు

తిరుపతి(కొర్లగుంట), ఫిబ్రవరి 1: ఆడుదాం ఆంధ్రా జిల్లాస్థాయి పోటీలు ముగిశాయి. స్థానిక తారకరామ మైదానం, శ్రీనివాస క్రీడా సముదాయంలో బుధ, గురువారాల్లో నిర్వహించిన పోటీలు హోరాహోరీగా సాగాయి. **విజేతల వివరాలిలా..:** క్రికెట్ బాలబాలిక విభాగాల్లో తిరుపతి జట్లు ● వాలీబాల్ బాలుర విభాగంలో చంద్రగిరి, బాలికల విభాగంలో గూడూరు విజయం సాధించాయి. ● కబడ్డీ బాలుర విభాగంలో సత్యవేడు, బాలికల విభాగంలో చంద్రగిరి ●ఖోఖో బాలుర విభాగంలో గూడూరు, బాలికల విభాగంలో నగరి విజయం సాధించాయి. ●బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో సూళ్లూరుపేట, బాలికల విభాగంలో తిరుపతి జట్లు గెలుపొందాయి.

## ఫ్రూట్స్ డే



కోట, ఫిబ్రవరి 1: కోటలోని ప్రగతి విద్యాసంస్థల్లో గురువారం ఫ్రూట్స్ డే నిర్వహించారు. పండ్ల ఆకృతిలో ఉన్న దుస్తులను విద్యార్థులు ధరించి అలరించారు. చైర్మన్ పసుపులేటి కిషోర్, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి భాను, ఉపాధ్యాయులు మమత, నిరుపమ పాల్గొన్నారు.

## 7నుంచి భక్త సమ్మేళనం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీవరకు సూళ్లూరుపేటలో భక్త సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆచార్య భరద్వాజ సేవాసంస్థ నిర్వాహకుడు ఎంఎం చంద్రబాబు తెలిపారు. ఆచార్య ఎక్కిరాల భరద్వాజ్ 9న షిరిడీలో విశ్వ చైతన్యననుభూతిని పొందిన రోజును పురస్కరించుకుని ఏటా ఈ సమ్మేళనం నిర్వహిస్తారన్నారు.

## వివాహిత హత్య కేసులో భర్త అరెస్టు

ఓజిలి, ఫిబ్రవరి 1: వీర్లగునుపాడులో గత నెల 28వ తేదీన జరిగిన వివాహిత హత్య కేసులో ఆమె భర్త వల్లూరు శివకుమార్‌ను అరెస్టు చేసినట్లు నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషనలో మీడియాకు వివరాలు తెలిపారు. బాలాయపల్లి మండలం కోటంబేడుకు చెందిన శివకుమార్‌కి ఎనిమిదేళ్ల కిందట వీర్లగునుపాడుకు చెందిన దొరసానమ్మతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. భర్త తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోక పోవడంతో పిల్లలతో కలిసి భార్య ఐదేళ్లుగా వీర్లగునుపాడులోనే ఉంటోంది. భర్త అప్పుడప్పుడూ వచ్చి వెళుతుండేవాడు. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానం పెంచుకుని పథకం ప్రకారం పది రోజుల కిందట గ్రామానికి వచ్చాడు. వంటకోసం కట్టెలు తేవడానికి గతనెల 28వ తేదీన గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతానికి తన భార్యను, ఆమె మేనత్త మంజులమ్మను తీసుకెళ్లాడు. అక్కడ భార్యతో గొడవకు దిగి, మచ్చుకత్తితో మెడపై, తలపై విచక్షణారహితంగా నరికాడు. ఆమె కేకలు వేయడంతో మంజులమ్మ అక్కడకు రాగా, ఆమెపైనా కత్తితో దాడి చేశాడు. మరోవైపు తీవ్ర రక్తస్రావమైన దొరసానమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. వీరి కేకలకు సమీపంలోని పులి మురళి అనే వ్యక్తి రావడంతో నిందితుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసిన నాయుడుపేట రూరల్ సీఐ జగన్మోహన్‌రావు, దొరవారిసత్రం ఎస్ఐ తిరుమలరావు తమ బృందంతో నిందితుడి కోసం గాలింపు మొదలుపెట్టారు. బుధవారం నాయుడుపేట మండలం పండ్లూరు క్రాస్ రోడ్డు వద్ద శివకుమార్‌ని పట్టుకుని, అతడిచ్చిన సమాచారంతో హత్యకు ఉపయోగించిన మచ్చుకత్తిని, రక్తపు మరకలున్న టీ-షర్టును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరగా ఛేదించిన నాయుడుపేట రూరల్ సీఐ, దొరవారిసత్రం ఎస్ఐలతోపాటు హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు మోహన్, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, సుధాకర్, వెంకటేష్‌లను డీఎస్పీ అభినందించారు.


నిందితుడి వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి

## రామ్మూర్తి స్వామి ఆలయ హుండీ లెక్కింపు

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 1: పట్టణంలోని మద్వేంకట రామ్మూర్తి స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. ఆరు నెలల తొమ్మిది రోజులకుగాను రూ.1,61,670 ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు అనంతకుమార్, నిర్వాహకుడు బీరక రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ యువజన జిల్లా సెక్రటరీగా భావన్

నాయుడుపేట, ఫిబ్రవరి 1: వైసీపీ యువజన జనరల్ జిల్లా సెక్రటరీగా నాయుడుపేట మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబరు భావన్ నియమితులయ్యారు. దాంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు గురువారం భావన్ పుష్పగుచ్ఛం అందజేసి, కృతజ్ఞతలు తెలిపారు.


కిలివేటికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న భావన్